తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
25 జూలై 2026
పేజీలు : 8

# సర్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

**❍ కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ఓటర్లకు అవగాహన కల్పించాలి ❍ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**



**పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ కార్యక్రమ నిర్వహణలో భాగంగా పెద్దపల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్ పట్టణ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.మాట్లాడుతూ సర్ పట్ల ప్రతి కార్యకర్త మరియు పట్టణ కౌన్సిలర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని అర్హులైన ప్రతి ఓటరు, ఓటరు జాబితాలో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ) ఇంటి ఇంటికి వచ్చినప్పుడు తప్పకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి ఓటరు మీ పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, ఇతర సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచనలు చేశారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రతి కాంగ్రెస్ ప్రజాప్రతినిధి తమ తమ వార్డుల ఓటర్లకు అవగాహన కల్పించాలని ఎన్నికలు ఉన్నప్పుడే ఓటర్ల జాబితాను, ఓట్ల లెక్కలను చూడకుండా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందస్తుగా జాగ్రత్త వహించాలని సూచనలు చేశారు.ప్రజల విశ్వాసాన్ని, తీర్పును గెలుచుకోలేని వారు ఓటర్ల జాబితాల్లో గందరగోళం సృష్టించి, ఓట్లను తొలగించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించిన సందర్భాలను ఇటీవల పలు రాష్ట్రాల్లో చూశామని అలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీయాలకు తెలంగాణలో తావు లేదని ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ) అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయసహకారాలు అందించాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రుద్రంగిలో చికెన్ వ్యర్థాలతో దుర్గంధం

**❍ రోగాల బారిన పడుతున్న ప్రజలు**

రుద్రంగి **జూలై 24(జనంసాక్షి) :**
రుద్రంగి మండల కేంద్రంలోని పలు చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యర్థాలను రోడ్ల పక్కన పారవేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలో గల కొన్ని చికెన్ సెంటర్ల యజమానులు చికెన్ కోసిన తర్వాత వచ్చే వ్యర్థాలు, ఈకలు, పేగులను ఊరికి అతి సమీపంలో ఉన్న నంది వాగు ప్రాంతంలో, కళాశాల మరియు ప్రసిద్ధ నరసింహస్వామి, అయ్యప్ప ఆలయ సమీపంలో గుట్టలుగా పడవేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది.వ్యర్థాలు కుళ్లిపోవడంతో వర్షాకాలంలో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలకు రోగాల బారిన పడే ప్రమాదం ఏర్పడింది. ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నంది వాగులోకి ఈ వ్యర్థాలు చేరడం వల్ల నీరు కలుషితమయ్యే ప్రమాదం కూడా ఉంది.ఇకనైనా చికెన్ సెంటర్ నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించి, వ్యర్థాలను ఊరికి దూరంగా ఉన్న డంపింగ్ యార్డ్ లో మాత్రమే వేయాలని, లేకుంటే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న చికెన్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

## హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ కవచం

**- ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా ధరించండి..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు జరిమానాలు విధించడమే లక్ష్యంగా పనిచేయడం లేదని, ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.





## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ఎం. శ్రీనివాస్

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 24 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను జిల్లా వైద్య ఆరోగ్య సేవల సమన్వయకర్త (ఆఅఊూ), బాన్సువాడ ఏరియా ఆసుపత్రి మరియు మాతా–శిశు ఆసుపత్రి (ఓఅఊ) మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం. శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు.జిల్లా ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను పెంచడం, రోగులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రి (జి జి హెచ్ లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా అధిక ఖర్చులు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుతం నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు, అధునాతన నిర్ధారణ సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక ల్యాబొరేటరీ కంప్యూటర్ వ్యవస్థల ద్వారా రక్తం, ఇతర వైద్య పరీక్షల నివేదికలను కేవలం రెండు గంటల్లోనే రూపొందించి రోగుల సెల్‌ఫోన్లకు సందేశాల రూపంలో పంపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఆధునిక కంప్యూటర్ వ్యవస్థలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఆసుపత్రికి సమకూర్చినట్లు పేర్కొన్నారు. దీంతో పరీక్షల ఫలితాల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రోగులు వేగవంతమైన సేవలు పొందుతున్నారని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం అవసరమైన 2డీ ఈకో (2డీ ఈ కో)యంత్రాలను ఒకటి పాత భవనంలో, మరొకటి ఈఎండి భవనంలో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సౌకర్యంతో గుండె పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.అలాగే ఫిజియోథెరపీ విభాగంలో ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు, ప్రమాదాల అనంతర పునరావాస చికిత్స అవసరమైన రోగులు గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోనే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాత భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆపరేషన్ థియేటర్ (ఓటీ), ఎక్స్–రే విభాగాన్ని పునరుద్ధరించడంతో పాటు, ఎస్ఎన్ యూ విభాగాన్ని కొత్త ఎయిర్ కండిషనర్లతో ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.

**మిగతా 4లో**

### వీణవంక మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వీణవంక జులై 24 (జనం సాక్షి)



వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో శుక్రవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తనయుడు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50 వ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి,మాడ సాధవ రెడ్డి,లు మాట్లాడుతూ మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు మరిఎన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని వారు కోరారు. రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారికి మండల పక్షాన జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ కామిడీ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గజ్జల మొగులయ్య,మ్యాడగొని తిరుపతి గౌడ్,మండల కుమార్,నాయకులు బొబ్బల సమ్మిరెడ్డి,అడిగొప్పుల సత్యనారాయణ,సిద్ధంపల్లి మహిపాల్ రెడ్డి,వడ్డేపల్లి భూమయ్య,గెల్లు మల్లయ్య యాదవ్,నీల పున్నం,కాసర్ల సుధాకర్,గజ్జల శ్రీకాంత్,గాజుల రాజయ్య,మధు,తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జనంసాక్షి గంగాధర మండలం** :బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గంగాధర మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనం గా జరుపుకున్నారు. శుక్రవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి.స్వీట్లు పంపిణీ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం ఎంతో అవసరమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మెచినేని నవీన్ రావు,వేముల దామోదర్, రామిడి సురేందర్,సాగి మహిపాల్ రావు,ఎండి నజీర్ హుస్సేన్, మడ్లపెల్లి గంగాధర్, శ్రీమల్ల మెగరాజ్,జోగు సాగర్, సముద్రాల అజయ్, పంజాల అంజన్న,వెంకటేశ్వర్ రావు, బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి,ముక్కెర మల్లేశం, ఠాగూర్, ఆకుల శంకర్, మడ్లపెల్లి శ్రీనివాస్,రమేష్,రాసురి మల్లేశం, జెలెంధర్. రెడ్డి, అబ్బాస్,గంగాధర వేణు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి, జూలై 24 (జనం సాక్షి):**
బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలో శుక్రవారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఆ రెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ జెడ్ పి టి సి సాంబయ్య, మాజీ ఎంపీపీ రవీందర్, మాచర్ల వినయ్ కుమార్, వెల్మ నాగిరెడ్డి, నలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, గాండ్ల లక్ష్మణ్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్, బైర కన్నా, ఉసికేమల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ జులై 24 (జనం సాక్షి )**
ముస్తాబాద్ మండల కేంద్రములో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యములో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణుల ఆధ్వర్యములో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ మండల కేంద్రములో ఉన్నటువంటి చిరు వ్యాపారులకు వర్షానికి,ఎండల నుండి ఇబ్బందులు ఎదుర్కోకుండా 100 రక్షణ గొడుగులను అందించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే,కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువే తప్ప,సామాన్య ప్రజలకు మేలు జరగడం లేదని అన్నారు. ఈ కార్యక్రమములో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,కల్వకుంట్ల గోపాల్ రావు,కొమ్ము బాలయ్య,ఎద్దాండి నరసింహ రెడ్డి, ఎండీ సర్వ ర్ పాషా,సర్పంచ్ రేసు రఘు,మాజీ సర్పంచ్ గాండ్ల సుమతీ,నల్ల నర్సయ్య,దమ్మ రవీందర్ రెడ్డి,కొండ శ్రీను కొమ్మేట రాజు,ఎండీ అన్వర్,శరయ్య,గూడూరు భారత్,పల్లె ఆనంద్,శాడ శ్రీను,కట్ట బాపురావు,ఎండీ జహంగీర్,బిల్లం మురళీ,కంచం నర్సింలు, జాల భిక్షపతి,దోరగల్ల బాలయ్య,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మీకు నేను పాఠాలు చెబుతాను

## మీ సందేహాల్ని తీర్చుతాను

### కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా టీచింగ్ రోబో ఆవిష్కరణ..

### తెలంగాణలోనే మొట్టమొదటి హ్యూమానాయిడ్ రోబో..

**సిరిసిల్ల టౌన్ జులై 24 (జనంసాక్షి)**

తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా టీచింగ్ రోబోను బి, ఆర్,ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆవిష్కరించినట్లు టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెటిఆర్ జన్మదినం పురస్కరించుకుని, గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 'ద ఫస్ట్ హ్యూమనాయిడ్ టీచర్' ఇన్ తెలంగాణ రోబో ను ఆవిష్కరించారు. న్యాఫ్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రా వు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణిలతో కలిసి ఇండస్ హ్యూమనైడ్ ల్యాబ్ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి టీచింగ్ రోబోను ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి టీచింగ్ రోబో మాట్లాడడంతో వారంతా ఆనందంతో కేరింతలు కొట్టారు. విద్యార్థులకు తాను వివిధ సబ్జెక్టులలో పాఠాలు చెప్తానని, ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా తనను అడగవచ్చని, అడగడానికి సందేహించాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న గొప్ప వాళ్ళు అందరూ ఒకప్పుడు ఇలాంటి చిన్న చిన్న సందేహాలను తీర్చుకున్న వారేనని, విద్యార్థులకు రోబో వివరించింది.

ఈ సందర్భంగా న్యాప్ కాబ్ చైర్మన్ కొండూరి మాట్లాడుతూ కేటీఆర్ దూరదృష్టితో తెలంగాణలో ఏ అభివృద్ధి పని చేసినా, అది సిరిసిల్ల నుండే ప్రారంభించారని తెలిపారు. ఎక్కడా లేని విధంగా సిరిసిల్ల గీతా నగర్ జిల్లా పరిషత్ పాఠశాలను అధునాతనంగా అభివృద్ధి చేశారని వివరించారు. తెలంగాణలోనే మొట్టమొదటి టీచింగ్ రోబోను ఈ పాఠశాలలో ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, గూడూరి ప్రవీణ్ , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**ముత్తారం జూలై 24(జనంసాక్షి)**



బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ విశేష సేవలు అందించారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకబడిందని విమర్శించారు. రైతు సంక్షేమ పథకాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపిస్తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు,మరింత శక్తి ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య నాయకులు శేరు స్వామి, భూపెల్లి మొగిలి,బియ్యాని రాజు,పాపారావు,సల్ల సమ్మయ్య, పప్పు చంద్రమౌళి,దామోదర్,నిమ్మతి రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్

**గంభీరావుపేట జూలై 24 (జనం సాక్షి);**
గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని చేరాల లహారిక నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో నాఫ్స్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు చేతుల మీదుగా మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూచనలు అందించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు లహారిక ,వెంకట్ స్వామి గౌడ్ మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య బృందం మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## కమాన్ పూర్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కమాన్ పూర్, జులై 24, (జనంసాక్షి) :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం బీఆర్ఎస్ మండల శాఖ కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రోగులకు అరటి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పేరపల్లి ఉపసర్పంచ్ ఎరుకల పల్లవి, బిఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, పల్లె నారాయణ, బొమ్మగాని అనిల్ గౌడ్, పోలు దాసరి సాయికుమార్, రాచకొండ రవి, కొండా వెంకటేష్, జాబు సతీష్, తోట రాజ్ కుమార్ తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కే.టీ.ఆర్ పుట్టినరోజు వేడుకలు

**సిరిసిల్ల టౌన్ జూలై 24 (జనం సాక్షి)**
సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్ని బి,ఆర్, ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సిరిసిల్లలోని గాంధీచౌక్ లో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, బాలింతలకు కే,సి, ఆర్ కిట్లు పంపిణీ చేశారు. బి,ఆర్, ఎస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోర్టు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి,ఆర్,ఎస్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్ గూడూరి ప్రవీణ్, ఎంసీఎస్ చైర్ పర్సన్ జిందం కళ, బి,ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శంకరపట్నంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**శంకరపట్నం జూలై 24 జనంసాక్షి**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శంకరపట్నం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శంకరపట్నం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సంజీవరెడ్డి, సర్పంచులు నెలవేణి మహేష్, తాళ్లపల్లి మొగిలి, ఉపసర్పంచ్ ఆకు బత్తిని విజయకుమార్, మాజీ సర్పంచులు దాసారపు భద్రయ్య, కాటం వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చౌడమళ్ళ వీరస్వామి, చెరుకు వెంకటేశం, మేకల కుమార్, గుర్రం శ్రీకాంత్, తాళ్లపల్లి శ్రీనివాస్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కె టిరామారావు పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

ముస్తాబాద్ జులై 24 (జనం సాక్షి)
బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు పుట్టినరోజు వేడుకల సందర్భంగామిరు పాల. విజయ్.కుమార్. బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలోని సుమారు 50 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలో జిల్లెల్ల నేరెళ్ల గ్రామాలకు చెందిన. బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో. కేటీ రామారావు పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి. కెటి రామారావు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుని వేడుకున్నామని. కెటి రామారావు భవిష్యతు ్తలో మరిన్ని విజయాలు అందుకుంటూ ఉన్నత పదవులు సాధించాలని. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం ఆ దేవుడు ప్రసాదించాలని వేడుకుంటూ. గూడెం గ్రామంలోని అన్నపూర్ణమ్మ అమ్మ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం లో భాగంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని సందర్భంగా తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. మిరు పాల విజయ్ కుమార్. బర్ల రవి. గీసా. పరుశరాములు. తాళ్లపల్లి రాజు గౌడ్. అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి పద్మ విజయ స్వరూప రమ్య తదితరులు పాల్గొన్నారు.



## 24 గంటల్లో ఇంటి చోరీ కేసు ఛేదించిన 3వ పట్టణ పోలీసులు

### నిందితుడు అరెస్ట్.. రూ.1.25 లక్షల నగదు స్వాధీనం

**కరీంనగర్ టౌన్, జూలై 24, (జనం సాక్షి)**
కరీంనగర్ 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడు దేవనవేణి మహేష్ ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.1.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 22న తులసీనగర్, వావిలాలపల్లికి చెందిన తోట రోహిత్ తన తల్లితో కలిసి డి మార్ట్‌కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో దాచిన రూ.4.80 లక్షల నగదును అపహరించాడు. బాధితుడి ఫిర్యాదుతో 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని విశ్లేషించి నిందితుడిని 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న నగదును సీజ్ చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. దర్యాప్తులో నిందితుడు గతంలో కూడా కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో పలు ఇంటి చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసును వేగంగా ఛేదించిన ఎస్ఐ బి. చెరాలు, కానిస్టేబుల్ కె. ప్రశాంత్‌తో పాటు దర్యాప్తు బృందాన్ని కరీంనగర్ 3వ పట్టణ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల్ అభినందించారు.

## కనులున్న కబోదుల్లా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాల నాయకులు..!

### విలేకరుల సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**రామగిరి, జూలై 24, ( జనంసాక్షి ) :**
కనులున్న కబోదుల్లా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాల నాయకులు వ్యవహరిస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వాస్తవాలను విస్మరించి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. శ్రీధర్ బాబు ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తుంటే, అభివృద్ధి కనిపించడం లేదని మాట్లాడటం ప్రజలను అవమానించడమేనన్నారు. గత రెండేళ్లలో మంథని నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారులు నిర్మించామని తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కోసం న్యాక్ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే జేఎన్టీయూ కళాశాల, రత్నాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ (కోకా-కోలా కంపెనీ), రూ.200 కోట్లతో అడవి సోంపల్లి ఇంటర్నేషనల్ స్కూల్, గోదావరిపై వంతెన వంటి ప్రాజెక్టులు మంథని అభివృద్ధికి నిదర్శనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్,మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క? కొమురయ్య గౌడ్, సర్పంచులు చిందం మహేష్, రొడ్డ కుమార్, మౌనిక, పుల్లెల భాగ్యలక్ష్మి? కొమురయ్య, ముస్కుల నరేందర్, జుల శ్రీనివాస్ దివ్య సుధాకర్ మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య ఎరుకల ఓదెలు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు కార్యకర్తలుతదితరకాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.




## నీట్ పేపర్ లీకేజీ పై కాంగ్రెస్ పార్టీ ధర్నా

**భిక్కనూరు జూలై 23 (జనం సాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజ్ ఘటనను నిరసిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం చౌరస్తాలో ధర్నాకు కూర్చొని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బ తింటుందని ఆరోపిస్తూ నీటి పేపర్ లీకేజీ పై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్న గారి నరేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు తిరుపరి భీమ్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కక్షి దారులకు న్యాయం అందించటమే ధ్యేయం;బదిలీ న్యాయమూర్తి కోట్ల లావణ్య బాల్ రెడ్డి..

**గోదావరిఖని, జనం సాక్షి :**
కక్షి దారులకు న్యాయం అందించటం లో న్యాయవాదులు, న్యాయస్థానాల పాత్ర కీలకమని వనపర్తికి బదిలీ అయిన ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి కోట్ల లావణ్య బాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బదిలీ న్యాయమూర్తి కి స్థానిక లేబర్ కోర్ట్ ఆవరణలో గురువారం రాత్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ..కోర్ట్ లలో ఒకరు..గెలిచి ఒకరు ఓడటం సహజమని..న్యాయం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడి బాధితులకు న్యాయం అందించాలన్నారు. అనంతరం న్యాయమూర్తి ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనం గా శాలువాల తో సన్మానించి సత్కరించారు. ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్,మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు నల్లాల వెంకట సచిన్ రెడ్డి ,శ్రీనిజ కోహిర్కర్,స్వారిక ,బార్ కౌన్సిల్ సభ్యురాలు చందాల శైలజ,ఏజీపీ ముష్కే రవికుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బల్మూరి అమరేందర్ రావు,గుజ్జేటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు కుడిది వెంకటేష్,జాయింట్ సెక్రటరీ కుమార్ ముచ్చకుర్తి,నాయకులు అసంపల్లి రవీందర్ ,గజ్జెల ప్రసన్న ,ముక్కెర అంజలి ,షానవాజ్ ఖాన్ ,చిదురాల రమేష్,దాట్ల కిరణ్,మార్కాపురి తిలక్ తో పాటుసీనియర్,జూనియర్ న్యాయవాదులు నడిపల్లి కిషన్ రావు,సంజయ్ కుమార్,కొసన శ్రీనివాసరావు వివిధ కోర్టుల సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవం

**మల్లాపూర్, జులై 24 (జనంసాక్షి)**
మండలం చిట్టాపూర్ గ్రామంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భగవద్వజానికి పూలమాలలతో వందనం సమర్పించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సంస్కృతిలో వ్యక్తి పూజ కాకుండా భగవద్వజాన్ని గురువుగా భావించి పూజించాలని ఆది కాలం నుండి వేద కాలం నుండి పురాణ కాలం నుండి పూర్వకాలం నుండి మన గురువులు మనకు ఆచరించి రంగరించి మేళవించి మనకు అందించిన సంస్కృతి సంప్రదాయాలను మనం పాటించి భావితరాలకు అందించవలసిన అవసరం ఉందని వారి పేర్కొన్నారు మర్యాద పురుషోత్తముడైన శ్రీ రామచంద్రునికి విశ్వామిత్రుడు గురువుగా ఉండి అనేక శస్త్ర అస్త్ర విద్యలు నేర్పించాడని జగద్గురువు శ్రీకృష్ణ భగవానునికి సాందీప మహర్షి విద్యా బోధన చేశాడని హిందూ చక్రవర్తి శివాజీ మహారాజ్ సైతం సమర్ధ రామదాసు శిష్యరికంలో శిక్షణ పొందాడని భారతీయ సనాతన ధర్మంలో గురువుకు విశిష్ట స్థానం ఉందని ఆచార్యదేవోభవ అంటూ గురువుకు వందనం సమర్పించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కటకం జనార్ధన్ విష్ణువర్ధన్ రాజు అందే సత్యనారాయణ దువ్వ నవీన్ నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష..

అదేవిధంగా ఏఎన్సి, పిఎన్సి, పి ఐ సి యు వార్డులను పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు. పాత భవనం చుట్టూ సీసీ రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ గోడ ఎత్తు పెంపు పనులు చేపట్టినట్లు తెలిపారు. మొదటి అంతస్తులోని అన్ని ఆపరేషన్ థియేటర్లు, వార్డుల పునరుద్ధరణతో పాటు ఆప్తాల్మాలజీ (కంటి) ఆపరేషన్ థియేటర్‌ను కూడా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని మార్చురీ పునరుద్ధరణ పనులు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య సదుపాయాలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసర ఖర్చులు చేయకుండా ప్రభుత్వ వైద్య సేవలనే వినియోగించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# కళాశాలల బంద్ విజయవంతం




**జనం సాక్షి రాయికల్ :**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ లతో గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ఎన్ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ బందు పిలుపుమేరకు రాయికల్ పట్టణంలోని జూనియర్ కళాశాలల బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ నాయకులు అల్లే పురుషోత్తం, సుధ వేణి మురళి గౌడ్,అనుమండ్ల తేజ,కాశ వేణి రాజేష్,గట్టు నవీన్,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శ్రీరాముల సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టిన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

### సల్లంగా చూడు పోచమ్మ తల్లి అంటూ ప్రత్యేక పూజలు..





**చిగురుమామిడి జూలై 24 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో మాస్టిన్ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్లు శివశక్తుల పూనకాల మధ్య గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారుపోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురవాలని అమ్మవారిని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మాష్టి,మాస్టిన్ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి నాగిళ్ల రాజేందర్(నిర్మల్ జిల్లా) ఈ బోనాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘం సభ్యులకు మరింత ఉత్సాహాన్ని నింపారు. కుల పెద్దమనిషి, తెలంగాణ రాష్ట్ర మాష్టి,మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనం నరసింహ,రాష్ట్ర సహాయ కార్యదర్శి దర్శనం రాజయ్య,జాయింట్ సెక్రెటరీ దర్శనం నలగొండ, క్యాషియర్ దర్శనం సంతు,ఆర్గనైజింగ్ కార్యదర్శి దర్శనం రవి,రాష్ట్ర సీనియర్ నాయకులు దర్శనం రాజమౌళి, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దర్శనం సంపత్,కుల పెద్దలు దర్శనం సారయ్య, రాందాస్,పెద్ద శంకర్, చంద్రమౌళి, పెద్ద స్వామి, స్వామి,కృష్ణ,రాజేందర్, నాంపల్లి అంజయ్య,శేఖర్ రాజశేఖర్,మహిళలు రాధవ్వ, నల్ల పోచవ్వ, సరోజన,ఎల్లవ్వ,లక్ష్మి, విజయ, రేణుక, నాగస్వరూప,రాజలవ్వ,మధు నవ్వ,కల పుష్ప,తెలంగాణ ఉద్యమకారుడు దర్శనం శంకర్ కుమారుడు కుమార్తె దర్శనం విష్ణు,శివాని,చిన్నారి వైష్ణవి, మాస్టిన్ కులస్తులు వందమందిపైగా ఈ పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# టీ ఆర్ ఎస్‌లో చేరిక

**సదాశివనగర్, జూలై24 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన ఖాట్మండి శ్రవణ్ రావు, కయ్యాల రవి టీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కలాలి సాయగౌడ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కలాలి సాయగౌడ్ మాట్లాడుతూ.. టీ ఆర్ ఎస్ ప్రకటించిన ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి ప్రజా సంక్షేమ హామీలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. టీ ఆర్ ఎస్ చీఫ్ కవిత, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కుప్రియల్ గ్రామ అధ్యక్షుడు చాకలి లింగం తదితరులు పాల్గొన్నారు.



## వరద కాలువ నీళ్లపై కాంగ్రెస్- బి ఆర్ ఎస్, పార్టీల వైఖరి వల్ల రైతుల నష్టపోతున్నారు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని బిజెపి డిమాండ్

**కథలాపూర్ జూలై 24 (జనంసాక్షి )**
కథలాపూర్ మండల కేంద్రం లోని గ్రామ శివారు లో ఉన్న వరద కాలువ ను బిజెపి నాయకులు సందర్శించి వెంటనే ప్రభుత్వం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పంప్ హౌస్ రిపేర్లు చేస్తానంటే అనుమతించినా కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులంటే చిన్నచూపు చూస్తుందని బిజెపి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కొడుపెల్లి గోపాల్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసిన కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కానీ ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి హిస్తుందని వాపోయారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ ఇద్దరు దొంగలు కలిసి రైతులను మోసం చేస్తున్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీను రైతులను ఆలోచించి వెంటనే నీటిని విడుదల చేయాలని లేదంటే రానున్న కాలంలో బిజెపి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు మల్యాల మారుతీ సీనియర్ నాయకులు కంటే సత్యనారాయణ, మహేష్. జీవన్,సర్పంచి రమేష్ మరియు కార్యకర్తలు పాలుగోన్నారు.



## గుండంపల్లి గ్రామంలో పారిశుద్ధ కార్మిక సిబ్బందికి శానిటైజర్లు, రెయిన్‌కోట్లు పంపిణీ

**మల్లాపూర్ జూలై4 (జనం సాక్షి)**



మండలంలోని గుండంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో సఫాయి సిబ్బందికి శానిటైజర్లు మరియు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు.వర్షాకాలంలో పారిశుధ్య సేవలను అందిస్తున్న సఫాయి సిబ్బంది ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దవ్వుల పద్మ నర్సయ్య మాట్లాడుతూ, గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న సఫాయి సిబ్బంది సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి ఆరోగ్యం, భద్రతకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దవ్వుల పద్మ నర్సయ్య ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, కార్యదర్శి కవిత, కారోబార్ రాజేష్ మరియు సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిరసన కారులపై పెల్లెట్ల వర్షం అమానుషం

### బోధన్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి:వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్

**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :**




బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్, సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు పుట్ట వరదయ్య లు మాట్లాడుతూ, దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నుండి పార్లమెంటు వరకు కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రదర్శనగా వెళ్తితే వారిపై లాఠీలతో వాష్పవాయువుతో దాడి చేయడం మే కాక నిరసన కారులపై అత్యంత అమానుషంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ పెల్లెట్ల వర్షం కురిపించారని ఇది దుర్మార్గమైన చర్య అని ఖండించారు. ఇలా పిల్లలపై దుర్మార్గమైన దాడి చేయడమే కాక కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న వారి పైన వారి ఆందోళనలో తీవ్రవాదులున్నారని దేశద్రోహులని చైనా వారు ఉన్నారంటూ మాట్లాడుతూ ఉద్యమాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీట్ ఎగ్జాం లీకు కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని లేకుంటే కేంద్రమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కును కాల రాస్తూ అవినీతితో కూరుకుపోతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు ఉద్యమం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం- ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నాయకులు ఎండి ఇర్షాద్, గంగారాం,సి పి ఐ (ఎం) పార్టీ నాయకులు గోపి, ఎం. సిపిఐ (యు) మోసిన్, ఎం సిపిఐ యు ఫార్వర్డ్ పార్టీ నాయకులు నాగరాజు మరియు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రిధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

### బోధన్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :**




దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విద్య విధానాలు, విద్యార్థి ఉద్యమాలపై జరుగుతున్న నిర్బంధ చర్యలను నిరసిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ బోధన్ పట్టణంలో విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు బంద్‌కు విశేషంగా సహకరించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్డీఎస్ జిల్లా కన్వీనర్ ఎం.డి. మోసిన్ మాట్లాడుతూ, దేశ విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతుంటే వారిపై లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగాలు, అక్రమ నిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. విద్యార్థుల రక్తం చిందించడం దేశభక్తి కాదని, వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువతపై జరిగిన దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, ఉద్యమకారులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌లో కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమానికి సంఘీభావంగా నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, గౌతం ప్రసాద్, జిల్లా నాయకులు మణితేజ, సాయినాథ్, ఏఐఎస్బి నాయకులు గంగాప్రసాద్ , రాజన్న, శ్రీను,అనిల్, ఏఐఎఫ్డీఎస్ నాయకులు అర్బన్,నాగరాజు, సుమిద్ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) భుజంగ రావు

**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :**



వచ్చే ఏడాది జూలై 27వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకు నిర్వహించే గోదావరి పుష్కరాలపై శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) భుజంగ రావు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఎండోమెంటు, ఇరిగేషన్ అధికారులతో గోదావరి పుష్కరాలకు సంబంధించి చర్చించడం జరిగింది. ఐదు కోట్లతో గోదావరి పరిసర ప్రాంతంలోని శివాలయం, కందకుర్తి గ్రామంలోని రామాలయం అభివృద్ధి కోసం పిలిచిన టెండర్లు ఎంతవరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. పుష్కరాలు సమయానికంటే ముందే పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం బోధన్ పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, సాయిబాబా ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీరామ్ రవీందర్, ఇరిగేషన్ డీఈ, అధికారులు ఉన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు బంద్ విజయవంతం

### ఎన్ఎస్ యూఐ బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు చిద్రపు అనిల్

**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :**



దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, నీట్-2026 ప్రశ్నాపత్రం లీక్, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఎన్ ఎస్ యుఐ శుక్రవారం ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్ విజయవంతం అయిందని నియోజకవర్గ అధ్యక్షులు చిద్రపు అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు ప్రజాస్వామ్యవాదులు ఈ బంద్‌కు పూర్తి మద్దతు తెలపాలని కోరారు. ప్రజాస్వామ్య నిరసనలకు లాఠీలు కాదు, సంభాషణే సమాధానమని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన పలు ప్రధాన డిమాండ్లను కోరారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నీట్-2026 ప్రశ్నాపత్రం లీక్ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీను వెంటనే రద్దు చేసి పారదర్శక పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ హక్కులను మరియు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలన్నారు. విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్ఎస్ యుఐ రాష్ట్ర, జిల్లా, యూనివర్సిటీ, అసెంబ్లీ, కళాశాల యూనిట్ నాయకులు, కార్యకర్తలు ఇతర విద్యార్థి సంఘాలతో సమన్వయం చేసుకుని శాంతియుతంగా రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం... విద్యను కాపాడేందుకు... నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం కోసం... ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు... ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్‌ను విజయవంతం చేయడం జరిగిందని చిద్రపు అనిల్ కుమార్ స్పష్టం చేశారు.

### తెలంగాణ లోకల్ ఫోర్స్ ఆధ్వర్యంలో

### ఎడపల్లిలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

**ఎడపల్లి, జూలై 24 ( జనంసాక్షి ) :**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యా సంస్థల బంద్ కు మద్దతుగా ఎడపల్లి మండల కేంద్రంలో తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల బంద్ చేయించారు. ఈ సందర్భంగా తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ, ఢిల్లీ కేంద్రంగా కాక్రోచ్ జనత పార్టీ అధ్వార్యంలో నీట్ పేపర్ లీకేజీకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాంత్రి పదవికి రాజీనామా చేయాలని ధర్నా చేస్తున్న విద్యార్థుల మీద, సీజేపీ కార్యకర్తల మీద పోలిస్లు చేత లాఠీఛార్జీ చేయించిన మోడి అమానవీయ చర్యను నిరసిస్తూ విద్యార్థి సంఘాలకు మద్దతుగా సమాజంలో ఉన్న అన్నీ వర్గాల ప్రజలు రావాలని, భవిష్యత్ లో మోడి ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్లను , ఉద్యమాన్ని అనచివేయాలని చూస్తే ప్రధానీ నరేంద్ర మోడీకి రాజకీయ సమాది చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంను హెచ్చరించారు. మోడి వెంటనే కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను పదవీ నుండి బర్త్ రఫ్ చేయాలని డల్లా సురేష్ మహాజన్ డిమాండ్ చేశారు. డిమాండ్ చేస్తున్నానీ. ఈ బంద్ కార్యక్రమంలో 3 వార్డ్ సభ్యుడు మానూర్ మోహన్, కిసాన్ కెత్ నాయకుడు రాం ప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది మందిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు చాగంటి

## గోమాత వైభవం ప్రవచనం అద్భుతం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 24: జనం సాక్షి :** లక్షలాది మంది లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. ఇందూరు గోసేవ సమితి, సూరన్న అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నగర శివారు లోని భూమారెడ్డి ఫంక్షన్ హాల్ లో "గోమాత వైభవం" పై ప్రవచనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ గారు చాగంటి గారికి ఘనస్వాగతం పలికి సన్మానించి మాట్లాడారు. తన అద్భుతమైన ప్రవచనాలతో రామాయణం, భారతం, భాగవతం వంటి మహా గ్రంథాల్లోని విలువలను సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కుటుంబ విలువలు, ధర్మం యొక్క గొప్పతనాన్ని నేటి తరానికి చేరవేయడంలో ఆయన చేస్తున్న సేవ అమూల్యమైందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు చాగంటి గారు చేస్తున్న యజ్ఞం ఎంతో గొప్పద్దన్నారు. అలాగే ఇందూరులో గోమాత వైభవం పై ప్రవచనం చెప్పడానికి రావడం ఇక్కడి భక్తుల పూర్వ జన్మ సుకృతం అన్నారు. సనాతన ధర్మంలో గోవు కు ప్రత్యేక స్థానం ఉందని, ముక్కోటి దేవతలను గోవులో చూస్తామన్నారు. శుభాకార్యాల్లోనూ గోదానం చేయడం, గోవు పాలు, గోమూత్రంకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రధానంగా గోమాత



గురించి తెలియని విషయాలు ఎన్నో తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ఇందూరు గోసేవ సమితి, సూరన్న అయ్యప్ప సేవా బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ఫిర్యాదు... పరిశీలించిన ఎంపీవో

**పెద్ద కొడప్గల్ జూలై 24 (జనంసాక్షి):** కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పెద్ద కొడప్గల్ నివాసి తానాజీరావు తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి శ్రీ పాప హరేశ్వర ఆలయం సమీపంలోని బోరు మోటారును పరిశీలించారు. త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఫార్మ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పాడి పరిస్థితులను ఎదుర్కోవాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

## • అక్టోబర్ నాటికి తిరుమల ఆయిల్‌కెమ్ ఫ్యాక్టరీ కార్యకలాపాలు ప్రారంభించాలి

**కాల్వశ్రీరాంపూర్,జూలై 24(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని, రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలను మాత్రమే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో 128 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మొక్కలు నాటారు.లి అనంతరం రైతు శ్రీ గీట్ల పవన్ కుమార్ రెడ్డి 17 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి, సాగు విధానాలు, మొక్కల నాణ్యత, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు, మొక్కల నాణ్యత, తిరుమల ఆయిల్‌కెమ్ ఫ్యాక్టరీ నిర్మాణం, భవిష్యత్తులో ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు వంటి అంశాలపై సంబంధిత అధికారులను, కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పురోగతిపై కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనీష్ బురారియాతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అక్టోబర్ నెలలో ఫ్యాక్టరీని ప్రారంభించి కార్యకలాపాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ ప్రతినిధులు వివరించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి రైతులకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలే అధిక దిగుబడులకు, దీర్ఘకాలిక ఆదాయానికి పునాదిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొక్కల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఉత్తమ నాణ్యత గల నాట్లను మాత్రమే రైతులకు సరఫరా చేయాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో పొడి వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బేబీ జి రాం (జి)లి పథకం కింద 100 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న ఫార్మ్ పాండ్లను ఆయిల్‌పామ్ రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఫార్మ్ పాండ్లలో నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో ఆయిల్‌పామ్ తోటలకు అందించడం ద్వారా పొడి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, ఫార్మ్ పాండ్లు వంటి నీటి




సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ తక్కువ నీటి వినియోగంతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంటగా అభివృద్ధి చెందుతోందని, జిల్లాలో అనుకూలమైన భూములు, నీటి వనరులు ఉన్న రైతులు ఈ పంట సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల అధికారి శ్రీ గడ్డం శ్యామ్ ప్రసాద్, తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ బురారియా, సీఈఓ శ్రీ కేశు కల్యాణ్‌కర్, ఉద్యానవన అధికారి శ్రీ మహేష్, వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్య, కూనారం సర్పంచ్ శ్రీ రాజయ్య, జాఫర్‌ఖాన్‌పేట సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న, కూనారం, జాఫర్‌ఖాన్‌పేట గ్రామాలకు చెందిన రైతులు, ఆయిల్‌పామ్ సాగుదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గర్రెపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బండారి రమేష్

**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ బండారి రమేష్ గర్రెపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ బాధ్యతలు చేపట్టడంతో వైస్ చైర్మన్ గా బండారి రమేష్ బాధ్యతల్ని చేపట్టారు. ఈ సందర్భంగా బండారి రమేష్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. రైతులకు సంఘ పరిధిలో రుణాలు,యూరియా, విత్తనాలు అందించడమే కాకుండా, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని రైతులకు అమలు చేస్తామన్నారు.

## పోచమ్మ గుడిలోని విగ్రహం చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**జూలపల్లి, జూలై 24(జనంసాక్షి) :** జూలపల్లి మండలం వెంకట్రావు పల్లె గ్రామంలోని తంగళ్ళ ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలోని విగ్రహం దోచుకెళ్లారు. అలాగే, సామాగ్రి ధ్వంసం చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ విగ్రహం ధ్వంసం, చేసిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జూలపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## సేవాభావంతో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

### - దివ్యాంగుల పునరావాస కేంద్రానికి దాసరి ఉష ఆర్థిక చేయూత

**పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం




చేయకుండా, ప్రజాసేవతో,సామాజిక బాధ్యతతో జరుపుకోవాలనే సంకల్పంతో ఆమె వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస వృత్తి విద్యా కేంద్రం భవన నిర్మాణానికి దాసరి ఉష అందజేసిన ఆర్థిక సహాయాన్ని మీడియా ఇంచార్జ్ అబ్దుల్ మాలిక్,స్ఫూర్తి మానసిక దివ్యాంగుల ఇంచార్జ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగానే తమ నాయకురాలు దాసరి ఉష ఈ సేవా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారాని కొనియాడారు. ఈ నూతన భవన నిర్మాణం ద్వారా ఎంతో మంది మానసిక దివ్యాంగులకు సరైన పునరావాస సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని,వారు సమాజంలో ఆత్మగౌరవంతో బతికేందుకు ఈ కేంద్రం చక్కటి వేదికవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ నాయకురాలు దాసరి ఉష మరియు నియోజకవర్గ ప్రజల పక్షాన కేటీఆర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజుల రమేష్, ఎండి అజీమ్,ఎండి ఫరీద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం

## రోడ్డు సమస్యకు కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రమదానం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24 జనంసాక్షి:** అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రజల భద్రతే నిజమైన స్వీయ సంరక్షణ అనే సందేశంతో కాంగ్రెస్ నాయకులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాగపూర్?ఇత్వార్పేట్?జలాల్పూర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై శ్రమదానం నిర్వహించారు.రోడ్డుకు ఇరువైపులా పెరిగిన బొబ్బిలి చెట్లు, పొదల కారణంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి స్వచ్ఛందంగా శ్రమదానం చేసి రహదారిని ఆక్రమించిన చెట్లు, పొదలను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇటీవల ఇదే రహదారిపై జరిగిన ప్రమాదంలో జలాల్పూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ప్రజల ప్రాణాల రక్షణే తమ ప్రధాన బాధ్యత అనే ఉద్దేశంతో ఈ శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మోహన్ రెడ్డి, సంతోష్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, బాల్కొండ మండల ప్రెసిడెంట్ ప్రవీణ్, మాజీ మండల ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, ముప్కాల్ మాజీ ప్రెసిడెంట్ ముత్యం రెడ్డి, వేంపల్లి సర్పంచ్ మహేష్, కుకునూర్ సర్పంచ్ భూమా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవి, అరవింద్,



ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్, గంగాధర్, కపిల్ , నాగేష్, కృష్ణ , కిషన్ గౌడ్, నర్సారెడ్డి, సంజీవ్,యూనిస్, జావేద్, ఇమ్రాన్, రియాజ్, హనుమంతు,మహేష్, భూమేష్ ,శివ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానాన్ని విజయవంతం చేశారు.



## వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**ఆర్మూర్, జూలై 24 (జనంసాక్షి):**
ఆషాడ మాసంలో ఆర్మూర్ పట్టణ ప్రజలు పోచమ్మ దేవాలయాలకు, వనభోజనాలకు వెళ్తున్నందున వసతులు కల్పించాలని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు మందుల బాలు,బిజెపి కౌన్సిలర్లతో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా రోడ్లపై మొరం వేయడం, మంచినీటి సౌకర్యం కల్పించడం,టెంట్ సామాగ్రి వసతి కల్పించడం,పిచ్చి మొక్కలు ఉంటే వాటిని తొలగించడం మున్సిపల్ కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,నాయకులు యామాద్రి కవిత భాస్కర్,బొట్టు రాజు,ఖందేశ్ ప్రశాంత్,శ్రావణ్ గౌడ్,పోచంపాడు శీను, పాన్ శీను,దొండి ఈశ్వర్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న తోట అర్చన, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

పిట్లం జూలై 24(జనం సాక్షి)
పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు సతీమణి తోట అర్చన,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించిన అనంతరం ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటుండడం ఆనందదాయకమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో గోరింట పండుగ సందడి

ఆరోగ్య ఔషధమయం గోరింటాకు: ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి
సిరికొండ, జూలై 24 (జనం సాక్షి):పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల, సిరికొండలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో గోరింటాకు పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు.ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు కేవలం అలంకరణకే పరిమితం కాదని, ఆరోగ్యపరంగా ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సహజ మూలిక అని తెలిపారు. ఆషాఢ మాసంలో మహిళలు జరుపుకునే గోరింటాకు పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. భారతీయ ఆచారాల వెనుక ఆరోగ్య పరిరక్షణే ప్రధాన ఉద్దేశమని వివరించారు.అనంతరం విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ పద్ధతిలో గోరింటాకు పెట్టుకొని ఆనందంగా పండుగను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి, ఉపాధ్యాయులు హేమలత, రమేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్పల్లి లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కమ్మర్పల్లి జులై 24(జనంసాక్షి)** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్,పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థులకు నోట్ బుక్స్ ,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి సర్పంచ్ కొత్తపల్లి హారిక,ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్,రాష్ట్ర నాయకులు బద్దం చిన్న రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు పిప్పర అనిల్,మైలారం సుధాకర్,తెడ్డు రాజన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైమద్ హుస్సేన్,రెంజర్ల మహేందర్, మల్యాల సుభాష్ గౌడ్,ఏనుగు గంగారెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

**పిట్లం జూలై 24(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ను జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ చేయబడ్డాయి. ఈ సందర్భంగా జుక్కల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్ మాట్లాడుతూ... నీట్ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు శుక్రవారం రోజున ఇచ్చిన బందు పిలుపుకు మద్దతుగా విజయవంతంగా బంద్ చేయించారు.ఈ కార్యక్రమంలో జుక్కల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అద్నాన్, ఇమ్రాన్, మున్నీర్, నవీన్, ఇర్ఫాన్, అహ్మద్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## జాగిర్యాల్ గ్రామంలో హరితహారం కార్యక్రమం

### సర్పంచ్ గడాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ

**భీంగల్ రూరల్,జులై 24(జనం సాక్షి)**
భీంగల్ మండల జాగిర్యాల్ గ్రామ సర్పంచ్ గడాల ప్రసాద్ పర్యవేక్షణలో హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్లు, అంగన్ వాడి సిబ్బంది ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు మొక్కలను పెంచాలని గ్రామ ప్రజలకు సూచించారు.చెట్లను పెంచడం ద్వారా ఋతు పవనాలు సకాలంలో వచ్చి తగిన సమయంలో వర్షాలు కురుస్తాయని,రైతులకు పంట నీరు అందుతుందని, భూ వాతావరణ మార్పులు తగ్గుతాయాని, ఎల్నినో వంటి ముప్పులు రావని గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడాల ప్రసాద్,వార్డు సభ్యులు,గ్రామ పాలక వర్గం,గ్రామ అభివృద్ధి కమిటీ,ఆశ వర్కర్స్,అంగన్ వాడి,పారిష్యుద్ధ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మెండోర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### పాఠశాలని సందర్శించిన ఎంపీడీఓ గంగుల సంతోషకుమార్..

**భీంగల్ రూరల్,జులై 24(జనం సాక్షి)**
సర్పంచ్ కుంట లక్ష్మి రమేష్,ఎంపీడీఓ గంగుల సంతోషకుమార్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంత ప్రారంభం.విద్యార్థుల బెంచీల సౌకర్యం కోసం గ్రామ ప్రజలు, దాతలు కలిసి 44,750/- రూపాయలు సమీకరణ.కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల ఉపాధ్యాయ బృందం.భీంగల్ మండల మెండోర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఎంపీడీఓ గంగుల సంతోషకుమార్, గ్రామ సర్పంచ్ కుంట లక్ష్మి రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో వర్షపు నీటిని నిల్వ ఉంచి, భూగర్భ జలాలను పెంపొందించడానికి ఇంకుడు గుంతను ప్రారంభిచారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ గంగుల సంతోషకుమార్ ఇంకుడు గుంతల వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.అలాగే గ్రామ ప్రజలు,దాతలు కలిసి విద్యార్థుల బెంచీల సౌకర్యం కోసం 44,750/- రూపాయలు సమీకరించారు. ఈ సమీకరించిన నగదు మొత్తాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మి రమేష్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందానికి అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలకి, దాతలకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల సంతోషకుమార్, సర్పంచ్ కుంట లక్ష్మి రమేష్,మాజీ సర్పంచ్ దీప్ సింగ్,వార్డు సభ్యుడు బాజిరెడ్డి అభిలాష్,కారోబార్ మల్లెల భోజన్న గారు,గ్రామ పాలక వర్గం,సీనియర్ నాయకులు మల్లెల సత్యం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనగిరి గంగాధర్,గ్రామ యువకులు పాల్గొన్నారు.



## పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీకి సై..

### కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విజయభారతి

**ఆర్మూర్,జూలై 24(జనంసాక్షి):**
భారత రాష్ట్ర సమితి పార్టీ,కేటీఆర్ ఆదేశిస్తే ఆర్మూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ సై అంటూ బిఆర్ఎస్ నాయకురాలు విజయభారతి స్పష్టం చేశారు.ఆలూరు మండల కేంద్రంలోని వారి నివాసంలో మీడియాతో ముచ్చటించారు.బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుక సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని,ప్రజల నాయకుడిగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.గత 40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో వారసత్వంగా వస్తున్నామన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తానన్నారు.పార్టీ టికెట్టు ఇవ్వకపోతే పార్టీకి కట్టుబడి పని చేస్తానని చెప్పారు.రాబోయే రోజుల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఆర్మూర్ ప్రస్తుత తీరు పరస్పర దూషణలు,విమర్శలకు పరిమితమైందని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆర్మూర్ నియోజకవర్గంలో సవాళ్లు ప్రతి సవాళ్లు విసురు కోవడం కాదని,అభివృద్ధిలో పోటీ పడాలని హితవు పలికారు.యువత బాగుంటే దేశం బాగుంటుందని,నీట్ పరీక్ష లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యమన్నారు.



## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి శిక్షణ ప్రారంభం

**కామారెడ్డి, జూలై 24 (జనంసాక్షి):**
జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్?ఆఅఉః) తయారీకి సంబంధించిన శిక్షణ కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా, జనగణన సంచాలకుల కార్యాలయం, హైదరాబాద్‌కు
చెందిన సంయుక్త సంచాలకులు జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఆశిష్ సంగ్వాన్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీలో ఖచ్చితత్వం, నాణ్యత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. శిక్షణలో అందించే మార్గదర్శకాలను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకుని, సమాచార సేకరణ, డేటా నమోదు తదితర ప్రక్రియలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు.



## నా భూమి ఇప్పించి న్యాయం చేయండి

**- వరి నారును ట్రాక్టర్‌తో తొక్కించారంటూ ఆరోపణ..**

**- మూడు నెలలుగా అధికారులకు ఫిర్యాదు**

**ఆలూరు,జూలై 2 (జనంసాక్షి):**
ఆలూరు మండల కేంద్రానికి చెందిన బేగరి నారాయణ తన వారసత్వ భూమిని తనకు అప్పగించి,అధికారులు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన భూమిని తన సోదరుడి కుమారుడు బేగరీ అనిల్ అక్రమంగా కబ్జా చేశాడని ఆరోపించారు.భూమిలో ఖరీఫ్ సాగు కోసం వరి నారు వేసిన సమయంలో, బేగరి అనిల్ ట్రాక్టర్‌తో నారుమడులను తొక్కించి తీవ్ర నష్టం కలిగించాడని నారాయణ ఆరోపించారు. తన భూమిలోకి వెళ్లకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పాడు.ఈ ఘటనపై గత మూడు నెలలుగా ఆర్మూర్,నిజామాబాద్ పోలీసు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.బాధితుడి ఫిర్యాదులను పట్టించుకోకపోవడంతో న్యాయం కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని కన్నీటి పర్యంతమయ్యారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,రెవెన్యూ,పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని భూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి,తనకు చెందిన భూమిని తనకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

## ఇందల్వాయి ప్రభుత్వ ఆసుపత్రిలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ

**ఇందల్వాయిజూలై 24 (జనంసాక్షి):**

ఇందల్వాయి, జూలై 24: మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిలువరి దాస్, రాష్ట్ర నాయకులు పాశం కుమార్, చింతల దాస్ ఆధ్వర్యం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన నాయకులు వారికి పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు లావణ్య అనిల్ బీరీష్ మిట్టపల్లి దాస్ రాములు నామాల గంగాధర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన తహసీల్దార్ బాలయ్య

**ఇందల్వాయి ( జనం సాక్షి) జులై. 24**
ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను తహసీల్దార్ బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణానికి అవసరమైన ఇసుక పరిమాణాన్ని అంచనా వేశారు.అనంతరం తహసీల్దార్ బాలయ్య మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాలు పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసే ప్రతిష్ఠాత్మక పథకమని అన్నారు. లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లహరి, గ్రామ సర్పంచ్ మోహన్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీ తో విద్యార్థుల భవిష్యత్తు అందకారం..

### సామాజిక బాధ్యతగా గళం విప్పిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజ శేఖర్



**ఆర్మూర్,జూలై 24(జనంసాక్షి):**
నీట్ పరీక్ష లీకేజీ తో విద్యార్థుల భవిష్యత్తు అందాకారంగా మారిందని,కేంద్రం మేధావులు మౌనం వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ వాఖ్యానించారు.ఆర్మూర్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం నిఘా వర్గాల వైఫల్యం కారణంగానే నీట్ లీకేజీలు కొనసాగుతున్నాయన్నారు.పేపర్ లీకేజీలు కొత్తవి కాదని పలుమార్లు లీకేజీ అయినా కేంద్రం స్పందించకపోవడం శోచనీయమన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడం అవివేకమన్నారు.ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నాయకులు కర్రలు పట్టుకుని దౌర్జన్యాలు రెచ్చగొట్టే విధానాలకు పాల్పడుతున్నారన్నారు.ఆర్మూర్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు పోటీ పడాలని ఆయన ఈ సందర్భంగా హితువు పలికారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్,రామ్ చందర్,నూకల శేఖర్, బ్యాంకు నవీన్,వినోద్,దినేష్,ముఖేష్,కెవి రమణ, కరాటే భోజన్న,ఓమ్ ట్రేడర్స్ గంగా మోహన్,కర్తన్ నవీన్,తుకారామ్,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలలో సివిల్ పనులు పూర్తి చేయండి

### ప్రిన్సిపాల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24: జనం సాక్షి**
జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మంజూరైన నిధులతో త్వరగా సివిల్ పనులను, ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేసి బిల్లులు సబ్మిట్ చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో జరిగింది. జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి మాట్లాడుతూ కళాశాలలో ఇతర మరమ్మతులు, ఎలక్ట్రికల్ మరమ్మతులు, అవసరమైన సామాగ్రి కొనుగోలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు కూర్చునే ఫర్నిచర్ ను మరమ్మతులు చేయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రిన్సిపాల్ లకు లెక్చరర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు అధ్యాపకులకు కేటాయించిన తేదీలలో హాజరయ్యే విధంగా ప్రిన్సిపల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు .అలాగే ఈ విద్యా సంవత్సరంలో మరిన్ని అడ్మిషన్లను పెంచేందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు సమన్వయంతో ప్రతి గ్రామంలో ఇంకా 10వ తరగతి చదివి కళాశాలల లో చేరని విద్యార్థులను గుర్తించి వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ఆదేశించారు.ఇదివరకే అడ్మిషన్లు ఆయిన విద్యార్థుల యు డైసు, ఆధార్ అప్డేట్లు వెంట వెంటనే చేయించాలని ప్రిన్సిపల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని, సామాజిక స్పృహ ను పెంపొందించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ప్రిన్సిపల్ లను ఆదేశించారు.




అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్లిప్ టెస్టులతో పాటు నెలవారి పరీక్షలను నిర్వహించి వారి మార్కులను నమోదు చేయాలని, ఫలితాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు విద్యార్థులను గ్రేడుల వారిగా విభజించి ప్రత్యేక శిక్షణను ఇచ్చే విధంగా ఇప్పటినుండి చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.అధ్యాపకుల కొరత ఉన్న కళాశాలల్లో వెంటనే అతిథి అధ్యాపకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. అలాగే బోధన బోధనేతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీజేపీ గుండాల్లారా ఖబర్దార్

## కాంగ్రెస్ నేతల జోలికొస్తే తాటా తీస్తాం

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా పోరాటం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్‌రావు..
- 3వ డివిజన్‌లో కళ్లకు నల్ల గంతలు కట్టుకుని కాంగ్రెస్ నిరసన



**కరీంనగర్ బ్యూరో, జూలై 24 (జనంసాక్షి)**
బీజేపీ గుండాల్లారా.. కాంగ్రెస్ నేతల జోలికొస్తే తాటా తీస్తాం. మా ఓపికను అలుసుగా తీసుకుంటే వీధుల్లో తిరగలేరు. తస్మాత్ జాగ్రత్త.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేదాకా విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని, నరేంద్ర మోడీకి ఇక శంకర్‌గిరి మాన్యాలు తప్పవు అంటూ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు బీజేపీ నాయకులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని, లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ నగరంలోని 3వ డివిజన్ తీగలగుట్టపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కార్యకర్తలు కళ్లకు నల్ల గంతలు కట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుల సహనాన్ని బలహీనతగా భావించి బీజేపీ గుండాలు వరుసగా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఇకపై ఇలాంటి దౌర్జన్యాలను సహించేది లేదని స్పష్టం చేశారు. లాఠీలతో బిజెపి గుండాలు దౌర్జన్యంగా దాడులకు దిగారని మండిపడ్డారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని, 2024లో జరిగిన ఘటనకు ఇప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోలేదని, 2026లోనూ అదే పరిస్థితి పునరావృతమైందని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతపై పోలీసుల దాడులు, రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని రాజేందర్‌రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశత్వం పై ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి వీధిలో ప్రజలకు వివరిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ పార్టీ 3వ డివిజన్ అధ్యక్షుడు మూల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పద్మాకర్ రెడ్డి, ఆర్ష మల్లేశం, కాశెట్టి శ్రీనివాస్, ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజన్న, దుగ్గు మహేందర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వనమహోత్సవంలో 4 వేల ఈత మొక్కల నాటకం

- పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికులకు జీవనోపాధి
- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 24 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ఆదేశాల మేరకు రాఘవపూర్ గ్రామంలో భారీ స్థాయిలో ఈత మొక్కల నాటకం చేపట్టారు. ముకుంద్ రెడ్డి ఆధ్వర్యంలో మొత్తం 4,000 ఈత మొక్కలు నాటగా, కామారెడ్డి సొసైటీ నంబర్?1 గ్రూపు సభ్యులు 2,000 మొక్కలు, సొసైటీ నంబర్?2 గ్రూపు సభ్యులు మరో 2,000 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి మాట్లాడుతూ, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈత, తాటి మొక్కలు పర్యావరణ సమతుల్యతకు దోహదపడటమే కాకుండా గీత కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు.
ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ, ప్రతి మొక్క సంరక్షణ కోసం ప్రభుత్వం రూ.5 చొప్పున ప్రోత్సాహకం అందిస్తోందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్, ట్రైనింగ్ ఏఈఎస్ అరుణ్ చంద్ర, ఎక్సైజ్ సీఐలు సంపత్ కృష్ణ, సుందల్ సింగ్, ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస్, రచన, పంచాయతీ కార్యదర్శి మాధవీలత, గౌడ సంఘం నాయకులు రామచందర్ గౌడ్, జీవన్ గౌడ్, చంద్ర గౌడ్, నారా గౌడ్, గోపి గౌడ్, శ్రీధర్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హెడ్ కానిస్టేబుళ్లు జాన్, ఫరీద్, కానిస్టేబుళ్లు మునావర్ గోరి, పవన్, బాబు, శరత్, దినేష్, అమృత్ రెడ్డి, రాజు, శంకర్, వందన, శిరీషతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీస్ కానిస్టేబుల్ అజర్

## సమయస్ఫూర్తితో స్పందించి వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత

**సదాశివనగర్, జూలై 24 (జనంసాక్షి):**
విధి నిర్వహణలోనే కాకుండా మానవత్వాన్ని చాటుతూ సదాశివనగర్ పోలీస్ కానిస్టేబుల్ అజర్ ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు. విధులు ముగించుకుని కామారెడ్డికి వెళ్తున్న ఆయన గురువారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో అడ్లూర్?ఎల్లారెడ్డి బ్రిడ్జి వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ఉండడాన్ని గమనించారు.
వెంటనే అక్కడికి చేరుకుని ఆరా తీయగా, అడ్లూర్ గ్రామానికి చెందిన పందిరి నాగరాజు కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. అప్రమత్తమైన కానిస్టేబుల్ అజర్ ధైర్యం చెప్పి, సమయస్ఫూర్తితో స్పందించి అతడిని సురక్షితంగా కాపాడారు.
అనంతరం నాగరాజుకు కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం అతడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.
ఈ సందర్భంగా సదాశివనగర్ పోలీసులు మాట్లాడుతూ, కుటుంబ లేదా వ్యక్తిగత సమస్యలతో ఎవరూ ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని, ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. కానిస్టేబుల్ అజర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడడంపై స్థానికులు అభినందనలు తెలిపారు.




## హుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే,ప్రియాంక గాంధీ అరెస్టులను

# ఖండిస్తూ కార్పొరేషన్ కాంగ్రెస్ నిరసన

## కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్




**కరీంనగర్ బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) :**
న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ లను అరెస్ట్ చేయడాన్ని, అలాగే ఢిల్లీ పోలీసులు విద్యార్థుల పై జరిపిన లాఠీ ఛార్జ్ దమనకాండను తీవ్రంగా ఖండిస్తూ, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని పలు డివిజన్లలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకుల అరెస్టులతో ప్రజాస్వామ్య గొంతును అణచివేయలేరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా దేశంలో నీట్ పేపర్ లీక్ తో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ పరీక్షల పేపర్లు లీక్ అవుతున్నాయని, ఈ లీకులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థుల పై జరిగిన దమనకాండ, లాఠీ ఛార్జ్‌కు ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపు మోహన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కంకణాల అనిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి గౌడ్, పెంట శేఖర్, నగరంలోని పలు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, పత్యం రాజేష్, బి. శ్రీనివాస్, గద్దెల సుజాత, శంకర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎస్‌పీలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఆర్ జీవన్ ఏరియా పరిధిలోని జీడీకే .1 సీఎస్పీలో కార్మికుల సమక్షంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీబిజికెస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హాజరయ్యారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేయడం జరిగింది .ఈ సందర్భంగా సింగరేణి పరిరక్షణకు కార్మికుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కేటీఆర్ గారి నాయకత్వంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలపై టిబిజికెస్ ఆధ్వర్యంలో నిత్యం పోరాడుతూ ఉంటామని తెలియజేశారు.పెండింగ్లో ఉన్న అనేక కార్మిక సమస్యల కోసం త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యచరణకు పూనుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ కోశాధికారి చెల్పురి సతీష్ దూత శేషగిరి పుప్పాల రవీందర్ అప్సర్ భాష పులిపాక శంకర్ దిడ్డి లక్ష్మన్ సుసమని అనురాగ్ మల్లారెడ్డి రాజ్ కుమార్ యాదవ్ అనిల్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి విక్రమ్ రమేష్ కుమార్ తదితరులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




## టీబీజీకేస్ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కోసం ప్రతిన భూనిన కార్మికులు..



**కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ, యువ నేత ఎల్ కార్తికేయ కేటీఆర్ కు శాలువతో సత్కారం, పుష్ప గుచ్ఛము అందజేత**

**జగిత్యాల బ్యూరో జూలై 24 (జనం సాక్షి)**
మాజీ మంత్రి వర్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ మరియు వారి తనయుడు యువనేత ఎల్ కార్తికేయ కలిసి కె టి ఆర్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## అనంతారంలో సిలిండర్ మంటలతో భయాందోళన..



**ఇల్లంతకుంట,జులై 24(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది.గ్రామానికి చెందిన వోల్లాల నరసయ్య?అంజవ్వ దంపతుల ఇంట్లో పండుగ సందర్భంగా అప్పాలు చేసేందుకు గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో ఒక్కసారిగా సిలిండర్ నుంచి మంటలు ఎగిసిపడ్డాయి.దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే మండుతున్న సిలిండర్‌ను ఇంటి బయటకు తీసుకువచ్చారు. అనంతరం దుప్పటి కప్పి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా వెంటనే అదుపులోకి రాలేదు. కొంతసేపటి తర్వాత మంటలు అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటనతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.అనంతరం గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ సిబ్బందికి సమాచారం అందించి వారిని అక్కడికి రప్పించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే ఏజెన్సీ నిర్వాహకులు వినియోగదారులకు అందించే రెగ్యులేటర్లు,గ్యాస్ పైపుల గడువు (ఎక్స్‌పైరీ) తేదీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.గడువు ముగిసిన పైపులు,రెగ్యులేటర్లను వెంటనే మార్చి కొత్తవి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వినియోగదారులకు ఎప్పటికప్పుడు భద్రతా సూచనలు అందించి,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## బస్సు వచ్చిందోచ్...!



**పెద్ద కొడప్గల్ జూలై 24 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇటీవల గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన అధికారులు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించగా శుక్రవారం గ్రామానికి వచ్చిన బస్సును గ్రామస్తులు అలంకరించి సంతోషం వ్యక్తం చేశారు. తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో అభినవ్ చందర్, సర్పంచ్ బాలాజీ పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామప్ప పటేల్, మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భర్త రాజేందర్ రెడ్డి మృతి కేసు

**○నిందితుల అరెస్ట్‌లో పోలీసుల మీనమేషాలు..**
**○అధికార బలంతోనే రక్షణ కల్పిస్తున్నారా..**
**○తప్పుడు కేసు నమోదు చేసిన పోలీసులపై చర్యలుండవా..**

**తిమ్మాపూర్, జులై 24 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా: మానకొండూరు నియోజకవర్గంలో తీవ్ర సంచలనం సృష్టించిన గన్నేరువరం మండలం గుండ్లపల్లి మాజీ సర్పంచ్ భర్త బేతెల్లి రాజేందర్ రెడ్డి ఆత్మహత్య కేసుకు సంబంధించి పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మానకొండూరు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు (పీఏ) వంగల మురళీధర్ రెడ్డితో పాటు మరో నలుగురిపై పోలీసులు స్పాట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి 24 గంటలు దాటుతున్నప్పటికీ,ఇప్పటివరకు వారిని అరెస్ట్ చేయకపోవడం పట్ల మృతుడి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు మండిపడుతున్నారు.?పార్టీ కోసం కష్టపడి పనిచేసినా స్వపక్షంలోనే ఎదురైన వేధింపులు,అక్రమ కేసులను తట్టుకోలేక ఈ నెల 14న మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట రాజేందర్ రెడ్డి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తుదిశ్వాస విడిచారు.తన భర్త మృతికి ఎమ్మెల్యే పీఏ వంగల మురళీధర్‌రెడ్డి వేధింపులే కారణమని మృతుడి భార్య సమత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ప్రధాన నిందితుడు మురళీధర్ రెడ్డితో పాటు మహ్మద్ సాదిక్,వంగల రవీందర్ రెడ్డి,పైడిమల్ల మల్లేశం,బొగ్గుల శ్రవణ్‌లపై (ఆత్మహత్యకు ప్రేరేపించడం),భారతీయ న్యాయ సంహిత పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

**అధికార బలంతోనే రక్షణ కల్పిస్తున్నారా..**
ఎఫ్ఐఆర్ నమోదై ఇన్ని గంటలు గడుస్తున్నా ప్రధాన నిందితులను అదుపులోకి తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు,అధికార పార్టీకి చెందిన కీలక నేత పీఏ కావడంతోనే పోలీసులు ఆయనను కాపాడే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.?ఒకవైపు బాధిత కుటుంబం కన్నీరుమున్నీరవుతుండగా,నిందితుడు మురళీధర్ రెడ్డి ఇంటి వద్ద మాత్రం పోలీసులు భారీ ప్రతిష్టాత్మక బందోబస్తు ఏర్పాటు చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.బాధితులకు న్యాయం చేయడంలో పోలీసుల ఈ తాత్సారం ఎంతవరకు సమంజసమని స్థానికులు,ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

**తప్పుడు కేసు నమోదు చేసిన పోలీసులపై చర్యలుండవా..**
తక్షణమే నిందితులను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే నిరపరాధులపై తప్పుడు కేసులు నమోదు చేసి అసలైన నిందితులను వదిలేసి తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎస్సి,ఎస్టి చట్టాల అమలుపై పోలీసు ఇన్వెస్టిగేషన్..**
ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు లేదా భూ సమస్యలు,రాజకీయ విభేదాలు వచ్చినప్పుడు చట్టాలను పక్కదారి పట్టించడం లేదా ముందస్తు ఇన్వెస్టిగేషన్ లేకుండా అక్రమ కేసులు నమోదు చేయడం జరుగుతోందన్న ఆరోపణలు తరచూ వస్తుంటాయి.?ప్రాపర్ ఇన్వెస్టిగేషన్ లోపించడం బాధితుడు ఫిర్యాదు చేయగానే చట్టపరమైన ఆధారాలు,నిజానిజాలు సేకరించకుండా తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదా రాజకీయ ప్రాబల్యం ఉన్నవారికి అనుకూలంగా వ్యవహరించడం వల్ల అసలైన బాధితులకు అన్యాయం జరుగుతోందనే అభిప్రాయం ఉంది.సామాజిక రక్షణ కోసం తెచ్చిన చట్టాలు రాజకీయ,వ్యక్తిగత కక్షసాధింపులకు సాధనాలుగా మారకూడదని సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పష్టం చేసింది.పోలీసులు సరైన ప్రాథమిక విచారణ నిర్వహించిన అనంతరమే తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.




**రాజేందర్ రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేనా..?**
బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే పోలీసు యంత్రాంగం నిష్పాక్షిక విచారణ అత్యంత కీలకం,పారదర్శకమైన విచారణ ఎవరి ప్రాబల్యానికి లొంగకుండా పూర్తి ఆధారాలతో సమగ్ర విచారణ జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేయాలి.వేధింపులకు కారణమైన వారిపై నమోదైన కేసు ప్రకారం చట్టబద్ధమైన చర్యలు వేగవంతం చేయాలని కుటుంబ సభ్యులతో పాటుగా గ్రామస్తులు,స్థానిక ప్రజలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో ఈ కేసు మున్ముందు ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# నీట్ లీకేజీ నిరసనకారులపై లాఠీచార్జీని ఖండిస్తూ ఎస్‌యూ జేఏసీ ఆందోళన

కరీంనగర్ టౌన్, జూలై 24, ( జనం సాక్షి) ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నీట్ ప్రశ్నాపత్ర లీకేజీపై న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని ఖండిస్తూ శాతవాహన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఎస్‌యూ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ ప్రశ్నాపత్ర లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కోరారు. అలాగే ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నిరసనలో విద్యార్థులపై దాడులు ఆపాలి, నీట్ లీకేజీపై న్యాయం చేయాలి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కేశవ్, శ్రావణ్, ప్రవీణ్, శంకర్, రాజు, రవళి, మణిషా, కీర్తి, శ్రావణి, రమ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన విద్యార్థి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.





## శంకరపట్నంలో కాంగ్రెస్ ధర్నా, ర్యాలీ

### -రాహుల్ గాంధీ అరెస్టుకు ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు

ఏఐసీసీ పిలుపు మేరకు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులను ఖండిస్తూ శాంతియుత ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో కేశవపట్నం అంబేద్కర్ కూడలి వద్ద ప్రారంభమైన కార్యక్రమంలో కార్యకర్తలు "బీజేపీ హటావో.. దేశ్ కి బచావో" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. గాంధీ కుటుంబంపై లాఠీచార్జీ, ప్రతిపక్ష నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, హుజూరాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా నాయకురాలు పద్మ, సింగిల్ విండో చైర్మన్లు గాజుల మహేష్, కీసర సంపత్, గోపగోని బసవయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కోరెం రాజిరెడ్డి, సర్పంచులు కొంకటి రవి, ఉప సర్పంచ్ గొట్టే మధు, యువజన కాంగ్రెస్ నాయకులు ఈసాముద్దీన్, అజయ్, బొంగోని శ్రీనివాస్, అడితం కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నీట్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసిన డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్.. బంద్ సందర్భంగా ఆందోళన

**కరీంనగర్ టౌన్, జూలై 24 ( జనంసాక్షి)**
నీట్ ప్రశ్నాపత్ర లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా కరీంనగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో తరచూ పేపర్ లీకేజీలు చోటుచేసుకోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని విమర్శించారు. నీట్ లీకేజీపై ప్రధానమంత్రి స్పందించకపోవడం బాధాకరమని, జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.ఎన్‌టీఏను రద్దు చేసి నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతను రాష్ట్రాలకు అప్పగించాలని, విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారని పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దాడికి పాల్పడిన బిజెపి నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు టి.ఆర్.పి పిర్యాదు

**ప్రశ్నిస్తే దాడులు చేస్తారా బిజెపి నాయకులపై టి.ఆర్.పి నాయకులు ఆగ్రహం**

**మా నాయకులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు హెచ్చరించిన టి.ఆర్.పి రాష్ట్ర కార్యదర్శి**

జనంసాక్షి గంగాధర మండలం
తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ కొప్పుల వెంకటేష్ పై గురువారం రాత్రి దాడి చేసిన బీజేపీ నాయకులపై కేసు నమోదు చేసి కటిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి అఖిల్ పాషా తమ పార్టీ నాయకులతో కలిసి గంగాధర పోలీసులకు పిర్యాదు చేశారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.అనంతరం అఖిల్ పాషా మాట్లాడుతూ.ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న టీఆర్‌పీ నాయకులపై దాడులు చేయడం ద్వారా తమ గొంతును అణచి వేయలేరని అన్నారు.కొంతమంది యూట్యూబ్ వేదికగా పనిగట్టుకొని టి.ఆర్.పి చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దుర్భాషలాడటం మంచిది కాదు అలాంటి వారికి కేంద్రమంత్రి బండి సంజయ్ సపోర్ట్ చేయడం మంచిది కాదని ప్రశ్నించిన వెంకటేష్ పై దాడి చేస్తారా అని ప్రశ్నించారు కొప్పుల వెంకటేష్‌పై జరిగిన దాడిని టీఆర్‌పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వారి వెంట టి.ఆర్.పి గంగాధర మండల అధ్యక్షుడు ముక్కెర గంగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి బండ గంగరాజు, శ్యామల అజయ్ కోడిమ్యాల మండల అధ్యక్షుడు దుబ్బాక అరుణ్ తదితరులు ఉన్నారు.

## నీట్ లీకేజీ ఆందోళనలపై విద్యార్థి నేతల అరెస్టులను ఖండించిన సీపీఐ

**కరీంనగర్ టౌన్, జూలై 24, ( జనంసాక్షి)**



నీట్ ప్రశ్నాపత్ర లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేపడుతుండగా, అదే డిమాండ్‌తో కరీంనగర్‌లో నిరసనలు చేపడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయించడం ఏమిటని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రశ్నించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నీట్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, బలప్రయోగం చేయడం తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో విద్యార్థి సంఘాలు నిర్వహిస్తున్న ఉద్యమాలను అణచివేస్తూ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. కరీంనగర్‌లో బీజేపీ కనుసన్నల్లోనే పరిపాలన సాగుతోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఉద్యమాలను అణచివేయకుండా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బిజెపి నాయకులకు సర్ పై అవగాహన : బిజెపి సర్ కన్వీనర్ అంటోని రెడ్డి

**ముస్తాబాద్ జులై 24( జనం సాక్షి )**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన, ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (సర్ ) కార్యక్రమానికి సంబంధించి మండల స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మండలం లోని అన్ని గ్రామాలకు చెందిన తొలి సభ్యులు, బూత్ స్థాయి బాధ్యులు, బి ఎల్ ఏ-2లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర సర్ కన్వీనర్ ఆంటోనీ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆంటోనీ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని,మరణించిన వారు,శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు



వంటి అంశాలపై బూత్ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.రాష్ట్ర పార్టీ ఇచ్చిన లక్ష్యాలనుప్రతి మండలంలో సమర్థవంతంగా అమలు చేసి, సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఇంటిని చేరుకుని ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మండలం లో జరుగుతున్న సర్ కార్యక్రమ పురోగతిపై సమగ్ర నివేదికను వివరించారు.ప్రతి మండలంలోని పరిస్థితులను సమీక్షిస్తూ, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై తొలి సభ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్ 2లతో చర్చించారు. బూత్‌ల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి నిర్ణీత గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు నాయకులు కూడా సర్ కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా,తప్పులు లేకుండా ఉండేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి,బుచ్చెల్లి మహేశ్వరిలు, ఉప సర్పంచ్ లు కోలా కృష్ణా, గాడిచర్ల శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి లు బాధ నరేష్, బెదుర ప్రశాంత్, వరి వెంకటేష్ సర్ధని నందం, కార్తీక్ రెడ్డి, భగత్, యాదగిరి, రాయం రాజు దీటి సత్తయ్య, పద్మ, అజయ్, వినయ్, చంద్రశేఖర్, పెంటం నరేష్, పద్మ,బుచ్చిరెడ్డి, మహేందర్,తిరుపతి, ప్రశాంత్,శ్రీకాంత్ గణేప్రషుపతి,సునీల్, శ్యామ్,సత్యం ఎల్లం, బూత్ లెవెల్ ఏజెంట్-2లు మరియు బూత్ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం ప్రతి మండలంలో సర్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఓటరిని ఓటరు జాబితాలో నమోదు చేయడం, ప్రతి బూత్‌లో పార్టీ సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

# మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి..

## పేపర్ లీకేజీలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం..

**చిగురుమామిడి జులై 24 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ ఆదేశాల మేరకు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు మచ్చిమట్ల అజయ్ గౌడ్ అధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల విద్యాసంస్థలు బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతం నీట్ పేపర్ ప్రశ్న పత్రం,బీజేపీ 11ఏళ్ల అధికారంలో 152సార్లు వివిధ విద్య విభాగాల పేపర్ లేకేజికి చేసి విద్యార్థుల భవిషత్తుతో చలగాటలు ఆడినా బీజేపీ ప్రభుత్వం విధానాలపై మండిపడుతూ,కండిస్తు బీజేపీ కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు దేశప్రజలు, విజ్ఞానావంతులు గత 20రోజులుగా శాంతి యుతంగా ధర్నా చేస్తుండగా విద్యరులపై రాజ్యాంగ విరుద్ధంగా అధికార మదంతో బీజేపీ ప్రభుత్వం విద్యారులపై పోలీస్,బీజేపీ గుండాలతో విచక్షణా రహితంగా రక్తాలు కరెలా తలలు పగిలేలా విధంగా కాళ్లు, చేతులు,విడిగెల దాడి చేపించడం అమానుష మన్నారు.ఆ దాడిని కండిస్తు పార్లమెంట్ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే ,ప్రియంగా గాంధీ, పార్లమెంట్ విపక్షాల మంత్రులు అందరూ దేశ ప్రధాన మంత్రి ప్రధాని మోడీ నివాస ప్రాంతం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తుండగా ఢిల్లీ పోలీస్ అక్రమ అరెస్ట్ చేసిన మోడీబీజేపీ ప్రభుత్వం విద్య విధానాన్ని ప్రశ్నిస్తున దేశ యువత వాళ్ళ విద్య,ఉద్యోగం హక్కు భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న యువతను అక్రమ అరెస్ట్ చేయడం రాజ్యాంగం విరుద్ధమన్నారు.బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాలరస్తున్న విద్య వ్యవస్థను నిర్మూలించాలిలని,దేశంలో వున్న యువత దేశ ప్రజలు విజ్ఞానులు సామాజిక బాధ్యతతో దేశ



భవిష్యత్తు కోసం పోరాడాలి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి విద్యార్థులకి న్యాయం చేసి దేశాన్ని కాపాడాలి అన్నారు.ఈ కారయక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,జిల్లామాజీ ప్రధాన కార్యదర్శి చిట్టుమళ్ళ రవీందర్,సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లేల్ల రమేష్ మండల సీనియర్ నాయకులు బోయిని వంశీకృష్ణ,పుల లచ్చిరెడ్డి,బుర్ర శ్రీను,శివంజనేయులు,కక్కర్ల సంపత్,మండల యువజన నాయకులు గొట్టే రఘు బాబు,బోయిని ప్రశాంత్,మ్యకల వంశీ, కార్యకర్తలు విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మల్యాల జూలై 24 (జనం సాక్షి)
మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మల్యాల క్రాస్ రోడ్ వద్ద కేక్ కట్ చేసి,మొక్కలు నాటి,పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ ఉన్నత పదవులు అధిరోహించి తెలంగాణ రాష్ట్రానికి మంచి భవిష్యత్తును అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్,మాజీ జెడ్పీటీసీ రామ్మోహనరావు, సింగిల్ విండో చైర్మన్లు సాగర్ రావు,మధుసూదన్ రావు,మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి,మల్లారెడ్డి, కోఆప్షన్ అజార్, నాయకులు అనిల్ రెడ్డి,త్రినాథ్, శ్రీనివాస్ గౌడ్,శేఖర్,ఓలపు గంగాధర్, మిట్టపల్లి దశరథం, రాజేందర్,అరుణ్,చందు,రంజిత్,సురేష్, చిన్నదుర్గయ్య,నాగేష్,త్రీనాథ్,స్వామి గౌడ్,సంజీవ్, మల్లారెడ్డి, ముప్పారపు అశోక్, ఉత్తం,గంగాధర్, రవితేజ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈనెల 29వ తేదీ నుండి బోధన్‌లో ఉర్స్ షరీఫ్ వేడుకలు

### ఉర్సు కమిటీ అధ్యక్షులు మీర్ ఇలియాస్ అలీ

**బోధన్, జూలై 24 ( జనంసాక్షి ) :**
ఈనెల 29 తేదీ నుండి బోధన్ లో ఉర్స్ షరీఫ్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఉర్స్ కమిటీ అధ్యక్షులు మీర్ ఇలియాస్ అలీ స్పష్టం చేశారు. బోధన్ పట్టణంలో నిర్వహించనున్న పవిత్ర ఉర్స్ షరీఫ్ వేడుకల సందర్భంగా ఉర్స్ కమిటీ అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ మాట్లాడుతూ, జూలై 29న మగ్రిబ్ నమాజ్ అనంతరం పర్చమ్ కుషాయీ (జెండా ఆవిష్కరణ) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూలై 30న సందర్ షరీఫ్ షహ్జాదే సాహెబ్ నివాసం నుంచి ప్రత్యేక ఊరేగింపు నిర్వహించనున్నట్లు, జూలై 31న ప్రముఖ ఖవ్వాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పవిత్ర ఉర్స్ షరీఫ్ వేడుకల్లో ముస్లిం సోదరులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దువాలు చేసి సవాబ్ పొందాలని ఉర్స్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్స్ షరీఫ్ కమిటీ అధ్యక్షులు మీర్ ఇలియాస్ అలీ, ప్రధాన కార్యదర్శి యూనుస్ పటేల్, ఖజాంచి ముక్రమ్ అహ్మద్, సభ్యులు సనా పటేల్, అబ్దుల్ రజాక్, ఇబ్రహీం, కలీం తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏసిపి శ్రీనివాస్ కు ఉర్స్ ఉత్సవాలకు బందోబస్తును ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

**కథలాపూర్ జూలై 24 (జనం సాక్షి)**
కేటీఆర్ గారి 50 వ జన్మదినాన్ని పురస్కరించుకుని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఈరోజు కథలాపూర్ మండలం తాండ్రియాలా గ్రామంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమం మరియు దేవస్థానం సన్నిధిలో మొక్కల నాటడం జరిగింది అదేవిధంగా నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు బాల్క సంజీవ్ ,మాజీ వైస్ ఎంపిపి కిరణ్ రావ్, మాజీ సర్పంచ్,నాగమల్లేష్, గంగారవ్, తిరుపతి రావ్, రాజేష్, తిరుజాని,మహేందర్,ప్రశాంత్, ప్రతాప్,జలందర్ ,మహేష్, సాయి ప్రసాద్, అజయ్, వెంకటేష్,తదితరులు,పాల్గొన్నారు.





## హుజురాబాద్ లో అట్టహాసంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**హుజురాబాద్, జులై 25 (జనంసాక్షి )**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచనల మేరకు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ పిలుపు మేరకు ప్రెస్ నోట్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరుగుతున్న అణచివేతకు నిరసనగా కేటీఆర్ తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తూ వారికి సంఘీభావం ప్రకటించడం ఆయన ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కును అణచివేయడం తగదని, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు అందాల్సిన సాగునీటిని వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుత వానాకాల సాగు దృష్ట్యా రైతులకు యూరియా ఎరువులను ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సాగునీరు, యూరియా సకాలంలో అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ గారు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ గారు, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ గారు, కౌన్సిలర్లు తార తిరుమల్ రెడ్డి, లావణ్య, బండ నరేష్, సర్పంచులు కట్కూరి మల్లారెడ్డి, పూసల ప్రభావతి రెడ్డి, జూపాక వెంకటేష్, ఉప సర్పంచ్ సతీష్, మాజీ కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, డిష్ కుమార్, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇమ్రాన్, కొండ్ర నరేష్, కోయడ కమలాకర్, నాయకులు పోరెడ్డి శంతన్ రెడ్డి, ఐలయ్య, మైకేల్, కానీగంటి శ్రీనివాస్, రమేష్, రేణుక, ప్రభావతి రెడ్డి, పంజాల శ్రీధర్, కొలిపాక సమ్మయ్య, శివ కిరణ్, పిల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పోరాటాన్ని అవమానించడం తగదు

## బిజేపీ షాడో మేయర్ సునీల్ రావు వైఖరి పై కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ తీవ్ర ఆగ్రహం

**కరీంనగర్ బ్యూరో, జూలై 24 (జనంసాక్షి) :**
ఢిల్లీలో పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థుల పై కేంద్రంలోని బిజేపీ ప్రభుత్యం అమానుషంగా దాడి చేయంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి అకుల ఉదయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతియుతంగా, జాతీయ జెండాలు, మహాత్మా గాంధీ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ పంటి మహానాయకుల చిత్రపటాలు పట్టుకుని ధర్నా చేస్తున్న విద్యార్థుల పై అమానుషంగా దాడి చేయడం తీవ్ర విచారకరం అన్నారు. 30 రోజులకు పైగా ధర్నా చేస్తున్నా , అకలి దీక్షలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థులు పార్టమెంట్ వైపు నడిచారని, ఎలాంటి అయుధాలు లేని నిరాయుధులైన విద్యార్థుల పై లాతీచార్జ్ చేయడం దారుణం అని తెలిపారు.



**నీట్ అక్రమాలపై జవాబు చెప్పాలి**
కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దాదాపు 152 సార్లు వివిధ రకాల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పుల పై ప్రశ్నస్తే విద్యార్థులను 'యాంటీ హిందూస్', 'దేశధ్రోహులు' అని చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థుల వైపు నిలబడి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయాల్సిన బిజేపీ నాయకులు, విద్యార్థులపైనే నిందలు వేయడం సరింద కాదని హితవు పలికారు.

**రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు తగవు**
సునీల్ రావు మీ స్థాయికి మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడటం, జాతీయ స్థాయిలో పోరాడుతున్న విద్యార్థులను అవమానించడం మానుకోవాలి. గతంలో విద్యార్థుల అత్మహత్యలు, వారి బాధలు గుర్తుచేస్తూ, ఇప్పటికైనా బిజేపీ నాయకులు వైఖరి మార్చుకోవాలని, విద్యార్థులను 'యాంటీ నేషనల్స్"గా చిత్రీకరిస్తే రానున్న రోజుల్లో విద్యార్థులందరూ కలిసీ తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.




## రాహుల్ గాంధీపై దాడి అప్రజాస్వామ్యం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు

**ముస్తాబాద్ జూలై 24 (జనం సాక్షి)** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించిన నాయకులు నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయా లని డిమాండ్.దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నా ప్రధాని మోదీ, అమిత్షా స్పందించడం లేదని విమర్శించిన నాయకులు. బీజేపీ నాయకులు ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని ఆరోపన జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణ మనీ మండిపాటు .బీజేపీ, ఆర్ఎస్ఎస్ ముసుగులో దేశాన్ని పాలిస్తున్నాయని ఆరోపించిన నాయకులు. బీజేపీ నాయకు లకు నైతిక విలువలు లేవని విమర్శించిన రాజు.ప్రధాని నరేంద్ర మోదీ పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఏళ్ళ బాల్ రెడ్డి, ఎలా గౌడ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షులు పోచమ్మల అనిత, మండల కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గంభీరావుపేట రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావాలు, ప్రత్యామ్నాయ పంటలు

## బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలపై అవగాహన సదస్సు



**గంభీరావుపేట జూలై 24 (జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, భూగర్భ జలాల సంరక్షణ మరియు బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.మండల ప్రత్యేక అధికారి హనుమంతు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. నీటిని ఆదా చేసే విధానాలను అనుసరిస్తూ బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించవచ్చని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక మరియు తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి రైతు తమ బోర్‌వెల్‌ల వద్ద రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మండల తహసీల్దార్ మారుతి రెడ్డి మండల అభివృద్ధి అధికారి రాజేందర్, వ్యవసాయ అధికారి , మండల పంచాయతీ అధికారి ( రైతులకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవసరమైన సాంకేతిక సూచనలు, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతు, మండల వ్యవసాయ అధికారి, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఏపీఓ, ఎంపీఓ, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి యంగ్ స్టార్స్ క్రికెట్ లీగ్ ఢిల్లీ నేషనల్ క్యాంప్ కి ఎంపిక



**గంభీరావుపేట జూలై 24 (జనం సాక్షి );** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీసీఎస్. ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎస్. లక్ష్మీకాంత్ గౌడ్ "యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ నేషనల్ క్యాంప్" కు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ పాక ధర్మపురి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ , యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ ఢిల్లీ నేషనల్ క్యాంప్ కి తెలంగాణ నుంచి కేవలం ఇద్దరు యువకులు మాత్రమే ఎంపికైనారనీ,వారిలో మన కళాశాలకు చెందిన ఎస్. లక్ష్మీకాంత్ గౌడ్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.ఈ నేషనల్ క్యాంప్ తర్వాత జరిగే క్రికెట్ లీగ్ లో దాదాపు 20 లక్షలు ఆపైన పారితోషకం పొందుతారని తెలిపారు. తదనంతరం కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు లక్ష్మీకాంత్ గౌడ్ ను అభినందించారు.

## టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తు స్వీకరణ

**పెద్ద కొడప్గల్ జూలై 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని సీతారాం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రీ ప్రైమరీలో టీచర్, ఆయా పోస్టు లకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇక్కడ గతంలో పనిచేసిన వాళ్లు రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగి ఉండి ఆసక్తి కలిగిన వారు ఈనెల 27వ తేదీ వరకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో లేదా ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సైదాపూర్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సైదాపూర్ మండల కేంద్రంలో



**సైదాపూర్ జూలై 24 (జనం సాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రసాద దాత జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు పాత బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు.బీజేపీ నాయకులు జె ఎస్ ఆర్ అభిమానులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్న జెఎస్ఆర్ రానున్న రోజుల్లో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక తిరుపతి, నెల్లి శ్రీనివాస్, వంగ సాగర్, ఆవుల కిష్టయ్య, శ్రీకాంత్, నాగరాజు, కస్తూరి రాములు, కంది మల్లారెడ్డి, రాజు, ఈరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## నెట్ పేపర్ లీకేజీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిఐ బందు విజయవంతం..



**గంభీరావుపేట జూలై 24 (జనం సాక్షి);** భారతదేశంలో మోడీ ప్రభుత్వం నీట్ పేపరు లీకేజీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్ని సీఐ బందు పిలుపుమేరకు శు క్రవారం రోజు పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగింది భారతదేశంలో ఉన్న ప్రతి వామపక్షాలు వీటికి పూర్తి మద్దతుగా సెలవు ప్రకటించడం జరిగింది నీట్ పరీక్ష పేపర్లు పేపర్లు లీకేజీ సందర్భంగా వామపక్షాల మద్దతుతో భారతదేశం మొత్తం మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించడం జరుగుతుంది నీటి పేపరు ఒక్కొక్కటి కోటి రెండు కోట్లకు అమ్ముకొని విద్యార్థుల జీవితాలతో మోడీ ప్రభుత్వం చెలగాటం ఆడడం జరిగింది . దేనికి అనుగుణంగా రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని భావిస్తూ దీనిలో భాగంగా అన్ని గ్రామాలు కేజీ బీసీ పీజీ ఆధ్వర్యంలో బందును సంపూర్ణంగా విజయవంతం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి తాజొద్దీన్ ఇర్ఫాన్ టేకుమల ప్రవీణ్ దేశెట్టి రాజశేఖర్ ఇమ్రాన్ పర్స శ్రీ కోటి కొమ్ము మేఘనాథ్ చందు చరణ్ పాల్గొన్నారు.

# ఒడ్యాడ్ గ్రామంలో భూభారతి-భూసర్వేపై గ్రామసభ నిర్వహణ

### ఎమ్మార్వో వరధన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన - భూ సమస్యల పరిష్కారానికి సహకరించాలని పిలుపు



జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి?భూసర్వే కార్యక్రమంపై గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్వో వరధన్ మాట్లాడుతూ, భూభారతి?భూసర్వే ద్వారా గ్రామంలోని ప్రతి భూమికి ఖచ్చితమైన సరిహద్దులు, యాజమాన్య వివరాలు నమోదు చేయబడతాయని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గడంతో పాటు రైతులకు, భూ యజమానులకు పారదర్శకమైన భూ రికార్డులు అందుబాటులోకి వస్తాయని వివరించారు.సర్వే బృందం గ్రామానికి వచ్చినప్పుడు ప్రతి భూ యజమాని తప్పనిసరిగా సహకరించాలని, అవసరమైన భూ పత్రాలు, గుర్తింపు పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సర్వే సమయంలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో భూసర్వే కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి రైతు, భూ యజమాని సర్వే సమయంలో తప్పనిసరిగా హాజరై అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తులు కూడా భూభారతి?భూసర్వే కార్యక్రమంపై తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ గ్రామసభలో భూసర్వే ప్రక్రియ, భూ రికార్డుల ప్రాముఖ్యత, సర్వే అనంతరం కలిగే ప్రయోజనాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, రైతులు, మహిళలు, యువకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# తాత ఆశయాలను కొనసాగిస్తా..

- ప్రజలకు మరింత సేవ చేస్తా- వొడితల ప్రణవ్
- ఆయన సేవలు భావి తరానికి మార్గదర్శకం
- వొడితల రాజేశ్వర్ రావు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రణవ్, కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**హుజురాబాద్, జులై 24 (జనంసాక్షి ) :** రాజ్యసభ సభ్యుడిగా, రాజకీయాల్లో ప్రభుత్వం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు ఆనాటి భారత ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు కు చేదోడువాదోడుగా ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో కీలక కృషి చేసిన మహానుభావుడు వొడితల రాజేశ్వర్ రావు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రణవ్. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు,ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హుజూరాబాద్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి ప్రణవ్, సుడా చైర్మేన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాజేశ్వర్ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష ఉండకూడదని విద్యాసంస్థలను నెలకొల్పి వారికి ఉచిత విద్యను అందించారని,ఈ ప్రాంత బిడ్డగా నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి పనులు రాజ్యసభ సభ్యుడిగా చేశారని,ఇప్పటికీ వారి అభివృద్ధి ఆనవాళ్లు ఇంకా ఉన్నాయని అన్నారు.వారు చూపిన బాటలో ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, దేవాలయాల చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లు, డైరెక్టర్లు, అన్ని మండలాల, పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డ్ సభ్యులు,బ్లాక్ కాంగ్రెస్, బీసీ ఎస్సీ, యువజన,



సేవాదళ్, అనుబంధ సంఘాలు,సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హిందూ ధర్మ పరిరక్షణకై పాటుపడాలి

**చొప్పదండి, జూలై 24 (జనంసాక్షి) :** హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని శ్రీ బాచంపల్లి సంతోష్ శర్మ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన ధర్మోపన్యాసం ప్రవచనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అన్ని ధర్మాలలో కన్నా హిందూ ధర్మం ఎంతో గొప్పదని, ఆ హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రపంచంలో అందరూ బాగుండాలని భగవంతుని ధ్యానించేది కేవలం మన భారతదేశం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మానవజన్మ శాశ్వతం కాదని, భగవంతుడే శాశ్వతమని ప్రతి ఒక్కరికి అండగా ఆ భగవంతుడే ఉంటాడని ప్రతి ఒక్కరూ భగవంతుడిని ధ్యానిస్తే అన్ని కష్టాలను ఆయనే మాయం చేసి చల్లగా చూస్తాడని అన్నారు. భగవంతుని ధ్యానం చేసుకోవడం అలవర్చుకొని హిందూ ధర్మ సంస్కృతిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోమాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, భక్త మార్కండేయ యువజన సంఘం సభ్యులు ఎలిగేటి తిరుపతి, భోగ హరి కిషన్, ఎనగందుల మల్లేశం, సిరిపురం మల్లేశం, దండే లింగయ్య, దూస రాము, సిరిపురం ప్రేమ్ కుమార్ ,సిరిపురం లింగం, అనుమాండ్ల సత్యానందం, దూస రమేష్ ,గుడ్ల నరసయ్య, శ్రీనివాస్ ,వల్లాల సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కటకం భూమయ్య, కొల్లూరి ఆనందం, కొత్తపల్లి లక్ష్మణ్ బాబు, భజన భక్తులు దండే రాజయ్య, చీకట్ల లచ్చయ్య, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు, రోగులకు పండ్ల పంపిణీ

సిరికొండ, జూలై 24 (జనం సాక్షి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేసి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిరికొండ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ, కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి, యువత సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూషణ్ రెడ్డి, దయానంద్ మైలారం, మహేందర్, సుమన్, సందీప్, సురేందర్ రెడ్డి, జనార్ధన్, మహేష్, రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కే,టీ,ఆర్, వార్డుప్రజలకు ఇచ్చిన హామీల్ని మరిచారు

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ధ్వజం

**సిరిసిల్ల టౌన్ జులై 24 (జనం సాక్షి)** సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచారని, ఎన్నికలప్పుడే ఆయనకు హామీలు గుర్తుకు వస్తాయని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర్య దేవరాజు ఘాటుగా ధ్వజమెత్తారు. సిరిసిల్లలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువార్డులలో కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎం,ఎల్,ఏ,తారక రామారావు వారంలో రెండు రోజులు సిరిసిల్లలో పర్యటించి వార్డు ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు విస్మరించారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హైదరాబాదులో ఉండి సమస్యలు తీర్చే నాయకుడు మనకు అవసరం లేదన్నారు.వచ్చే ఎన్నికల్లో వార్డు సమస్యలు తీర్చే నాయకుడిని, ప్రజా నాయకుడిగా ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం, బూట్ల నవీన్, భీమవరం శ్రీనివాస్, దుంపేటి రాకేష్, బచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భగత్‌నగర్ హరిహర క్షేత్ర దేవాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



కరీంనగర్ టౌన్, జూలై 24 (జనం సాక్షి) కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర అయ్యప్ప శివాలయం ? ఆంజనేయ స్వామి దేవస్థానం హరిహర క్షేత్రం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కరీంనగర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయగా, సభ్యులుగా గనగాం సత్యనారాయణ, గుడాల కృష్ణ, కబీర్ శ్రీనివాస్, కొలుగూరి కవిత, కోమటిరెడ్డి ఆనంద్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం మాట్లాడిన దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తనకు దేవాలయ చైర్మన్‌గా సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజని కుమార్, కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ, కటకం వెంకటరమణ, పొన్నం శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మడుపు మోహన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, కొత్తూరు జగన్ గౌడ్, అమరగోని నరసయ్య, ఉమ్మడి రాజకుమార్, పడాల స్వామి గౌడ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవాలయ అర్చకులు, సిబ్బంది, అయ్యప్ప గుడి స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన ధర్మకర్తల మండలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ విషయాన్ని దేవాలయ కాలనీ నిర్వహణ అధికారి కే. కాంతా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సిరికొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేవరకు పోరాటం కొనసాగుతుంది: సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్. రమేష్

**సిరికొండ, జూలై 24 (జనం సాక్షి):** దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం సిరికొండ మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. సిరికొండతో పాటు తూంపల్లి, కొండాపూర్, గడ్కోల్, రావుట్ల తదితర గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూతపడడంతో బంద్ ప్రశాంతంగా సాగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్. రమేష్ మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. బీజేపీ పాలనలో విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని, నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనలపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, ఈ ఘటనలతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను రక్షించేందుకు విద్యార్థులు, యువత చేపడుతున్న ఉద్యమానికి ప్రజలు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.



# సమాజ సంస్కరణకు సాహితీ ఆయుధం జాషువా



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 24 (జనంసాక్షి) :** సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 55వ వర్ధంతి సందర్భంగా వేములవాడ న్యూ అర్బన్ కాలనీలోని పాఠశాలలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహితీ చరిత్రలో సామాజిక అసమానతలు, కుల వివక్షపై తన కలంతో తిరగబడిన అగ్రశ్రేణి పద్య కవి మహాకవి గుర్రం జాషువా అన్నారు. నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల వంటి బిరుదులు పొందిన ఆయన పేదరికాన్ని మరియు అంటరాని తనాన్ని అనుభవించి వాటిని తన కవితా ఆయుధాలుగా మలుచుకున్నారన్నారు. గుర్రం జాషువా 1895 సెప్టెంబర్ 28 న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించా రని, ఆయన తల్లిదండ్రులు లింగమ్మ, వీరయ్య లు వేరు వేరువేరు కులాలకు చెందినవారు కావడం వల్ల నాటి సమాజంలో తీవ్రమైన వెలువేతను, కుల వివక్షను ఎదుర్కొ న్నారని, అంటరానితనం కారణంగా స్కూల్లో సైతం ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఆయన కవిత్వాన్ని ఆయుధంగా మార్చుకొని తన రచనలతో మూఢాచారాలను ఖండించారన్నారు. జాషువా దాదాపు 30 కి పైగా పద్య కావ్యాలను రచించారని, ఆయన రచనలు ఎక్కువగా సామాజిక స్పృహ, మానవతావాదంతో కూడి ఉంటాయని, జాషువా అత్యంత ప్రసిద్ధ ఖండకావ్యం గబ్బిలం అన్నారు. సాహితీ రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1970లో పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందని1964లో ఆయన రచించిన క్రీస్తు చరిత్ర పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కిందన్నారు. జాషువా కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి...విశ్వ నరుడ నేను అంటూ కులాలకతీతంగా విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్పారన్నారు. నిరంతరం అక్షరంతో సమాజంలో చైతన్యం నింపిన జాషువా 1971, జూలై 24న కన్నుమూశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.



## సహకార సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**చొప్పదండి, జూలై 24 (జనం సాక్షి):**
చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సింగిల్విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) లో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులందరి పరిచయం కార్యక్రమం అనంతరం సహకార సంఘం అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మొదటి సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా నూతన పాలకవర్గం పనిచేస్తుందని, రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట ఋణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారి స్తూ రైతులకు జవాబుదారీగా ఉంటామని, రైతులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పరంగా అందే పథకాలు, రుణాలను పారదర్శకంగా అందించి సంఘాన్ని దేశానికే ఆదర్శం గా నిలబెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ నిజానపురం చందు, డైరెక్టర్లు మారు తిరుపతి రెడ్డి, కొట్టే చందు, తాళ్ళపెల్లి పద్మ, లింగంపల్లి దేవదాస్, గంకిడి కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, పూదరి సత్యం, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తు లక్ష్మి, సొసైటీ కార్యదర్శి కల్లెం తిరుపతి రెడ్డి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే

# పీఆర్టీయూ ధ్యేయం

### రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పీ ఆర్ టీ యూ టీ ఎస్ పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రము లో 70 వేల సభ్యులు కల్గిన ఈ సంఘము దేశం లోనే అతి పెద్ద ఉపాధ్యాయ సంఘమ్ అని, గత అర్ద శతాబ్దం నుండి ఉపాధ్యాయుల కోసం వేల సంఖ్యలో జీవో లను ఇప్పించి అనేక సమస్య లను పరిష్కారం చేసి ఉపాధ్యాయుల స్థితి గతులు మార్చి న సంఘము పి ఆర్ టి యు అని అన్నారు. అదే విదంగా ప్రస్తుతం ఉపాధ్యాయుల ముందున్న అనేక సమస్య ల పరిష్కారం చేసే విదంగా అనునిత్యం ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి సహకారం తో ప్రాతినిద్యాల ను చేస్తూ ముందుకు వెళ్తున్నాం అని అన్నారు. రాబోయే రెండు నెలలల్లో పీ ఆర్ సీ రిపోర్ట్ను తెప్పించి అమలు చేయడానికి కృషి చేస్తాం అని అన్నారు. లేదంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటించి పి. ఆర్. సి. ఇప్పిస్తాం అని అన్నారు. అదే విదంగా హెల్త్ కార్డ్స్ విషయం లో ఆందోళన వద్దు అని మిగతా అన్ని స్కీం ల కంటే అనుకూలంగా , లాభ దయాకంగా ఉండేలా కృషి చేస్తాం అని అన్నారు. పెండింగ్ బిల్లు లు మరో 3 నెలలు రెండు వేల కోట్లు విడుదల చేసేలా చేసి సి. పి. ఎస్. మరియు ఇతర బిల్స్ క్లియర్ చేయిస్తామని అన్నారు. సి. పి. ఎస్. రద్దు కోసం గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ కోసం కట్టుబడి ఉండేలా డిమాండ్ చేస్తున్నాం అని, సెప్టెంబర్ 1 నుండి ప్రత్యక్ష పోరాటం నిర్వహిస్తామని. 2003డి. ఎస్. సి. ఉపాధ్యాయుల కు పాత పెన్షన్ తప్పక ఇప్పిస్తాం అని అన్నారు. వీటితో పాటు అనేక సమస్య ల పరిష్కారం కోసం చేస్తున్న వివరాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గండు కృష్ణ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ 14 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర భాద్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## జ్యోతి బాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల అల్లిపూర్ - సింగరావుపేటను ఆకస్మికంగా తనిఖీ

**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ మండలంలోని జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, అల్లిపూర్ - సింగరావుపేటను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం (ఓతిట-ఆజీఎ ఓవజీశ్రీ) అమలును పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఆహార ధాన్యాల నిల్వ (స్టాక్)తో పాటు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల మరుగుదొడ్లను తనిఖీ చేసి, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ ప్రకారమే పోషకాహారాన్ని అందించాలని, పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో (డిప్యూటీ సీఈఓ), మండల్ స్పెషల్ ఆఫీసర్ - గౌతమ్ రెడ్డి మరియు నరేష్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ చిరంజీవి గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్, వినయ్, వార్డు సభ్యులు వనిత, ప్రశాంత్, గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిటికి 6 మొక్కల పంపిణి



**సదాశివనగర్ జులై 24 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం లో శుక్రవారం సర్పంచ్ ఎడ్ల నర్సింలు ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కలు పంపిణి చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పయ్యావుల గంగాధర్,వార్డు సభ్యులు తెనుగు ప్రసాద్, ఎడ్ల నందు, గ్రామ సెక్రటరీ వెంకట్, అస లక్ష్మన్, అస రాజయ్య, పంచాయతీ కారోబార్ భూపతి, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లి లో వొడితెల రాజేశ్వర్ రావు వర్ధంతి

### అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి అన్న ప్రసాద వితరణ



**వీణవంక జులై 24 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో 76 వ శుక్రవారం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలంలోని సింగపూర్ ముద్దుబిడ్డ మాజీ రాజ్యసభ సభ్యులు వొడితెల రాజేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని వారికి ఘనమైన నివాళులు అర్పించి,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతు వొడితెల రాజేశ్వర్ రావు పేద ప్రజల కోసమే తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసినారని ఐదు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలకు సేవలు అందించినారని వారిని స్మరించుకుంటు ఈ రోజు పెద్దమ్మ తల్లి గుడి అన్న ప్రసాద వితరణను నిర్వహించామని,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ఆలయంలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని,డిస్పోజలు గ్లాసులు గాని,వాడకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని మోదుగాకుల విస్తార్లలో భోజనాలు వడ్డిస్తున్నామని వారన్నారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఫౌండేషన్ అద్యక్షులు,ఆలయ చైర్మన్,టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,మల్లారెడ్డిపల్లి కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మన్న ముదిరాజ్, కర్రె నర్సయ్య,దూలం కనకయ్య,, కొలిపాక ఎల్లయ్య,అమ్మ ఫౌండేషన్ సభ్యులు కాంతాల సంపత్ రెడ్డి, కర్రె వెంకట స్వామి,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**రుద్రంగి జూలై 24 ( జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రెండవ విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, హాజరయ్యారు. వారితో పాటు మాడిశెట్టి అభిలాష్, పూదరి మైపాల్,ఎంపీడీఓ నటరాజ్ మరియు లబ్ధిదారులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి గంగనర్సయ్య మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు.రెండవ విడతలో మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. రెండో విడత ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను

**- రైతు శ్రేయసే లక్ష్యంగా పనిచేస్తా. రెండవసారి సింగిల్ విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కల్లేపల్లి జానీ - వైస్ చైర్మన్ గా బండారి రమేష్**



**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తనపై నమ్మకంతో సింగిల్ విండో చైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తనపై నమ్మకంతో పదవిని అప్పగించినందుకు అట్టి పదవికి న్యాయం చేస్తానని, నమ్మకాన్ని వమ్ము చేయనని మండలంలోని గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కల్లేపల్లి జానీ స్పష్టం చేశారు.శు క్రవారం కల్లేపల్లి జానీ సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్గా పదవి బాధ్యతలను చేపట్టారు.వైస్ చైర్మన్ గా మాజీ సర్పంచ్ బండారి రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కల్లేపల్లి జానీ మాట్లాడుతూ,తాను సింగిల్ విండో చైర్మన్ గా రెండవసారి బాధ్యతలను చేపట్టుతున్నానని స్పష్టం చేశారు. సంఘ పరిధిలోనిరైతులకు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా, సకాలంలో యూరియా, విత్తనాలు,రుణాలను అందజేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, కొనియాడారు. సంఘ పరిధిలోని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తానని,పదవికి న్యాయం చేస్తానన్నారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్,తో పాటు, సంఘ సీఈవో నబీయుద్దీన్ నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన చైర్మన్ కల్లేపల్లి జానీని అభినందించి శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించారు.పలువురు ప్రజా ప్రతినిధులు చైర్మన్ కల్లేపల్లి జానీ తో పాటు వైస్ చైర్మన్ బండారి రమేష్ ను డైరెక్టర్లను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ బండారి రమేష్, డైరెక్టర్లు చిగిరి రాజశేఖర్ రెడ్డి, ఎర్రం రాజి రెడ్డి,ఆసరి రమ,దాసరి రాజిరెడ్డి,కొమురవెల్లి చక్రధర్,మిర్యాల సరోజన, పోచంపల్లి రాజు,పోతర వేణి తిరుపతి,రాయిళ్ల రాజమల్లు,తిప్పారపు స్వరూప,బిజిలి పెద్ద రాజయ్య, తోపాటు రైతులు సంఘ సిబ్బంది సీఈవో నబీయో ద్దీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ భూపతిపూర్ లో ఇంటర్మీడియట్ సీఈసీ ఫస్ట్ఇయర్ స్పాట్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



**సుల్తానాబాద్,జూలై 24 (జనంసాక్షి) :** మండలం లోని భూపతిపూర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూప్ 15 అడ్మిషన్లు కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్పెషల్ ఆఫీసర్.స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు9849490479 నందు సంప్రదించాలని కోరారు.

## శశిధర్ రావు నిబద్ధత కలిగిన అధికారి

**- ఆయన సేవలు మరువలేనివి**

**- సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి కల్లేపల్లి**

**- ఘనంగా సత్కరించిన సీఈవోలు**

**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** కేడీసీసీ సుల్తానాబాద్ బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన అధికారని, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్,కల్లేపల్లి జానీ మాజీ సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక కే డి సి సి బ్యాంకు మేనేజర్ళ, శ శిధర్ రావు బదిలీపై వెళ్తుండగా, జరిగిన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ, శశిధర్ రావు గత కొంతకాలంగా సుల్తానాబాద్ కే డి సి సి బ్యాంకు మేనేజర్ గా సేవలు అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని, కానీ ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. రైతులకు బ్యాంకు సేవలు అందించడంలో, శశిధర్ రావు ముందున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సహకార సంఘాల సీఈవోలు వల్ల కొండ రమేష్ బూర్గు సంతోష్ పెరిక సతీష్, దేవేందర్, నబీయుద్దీన్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ గా శశిధర్ రావు రైతులకు ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ, మంచి మనసున్న అధికారిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శశిధర్ రావును, పలువురు ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల సీఈవోలు ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేటీఆర్. ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు,50 వ,జన్మదిన వేడుకలను సుల్తానాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు సూరశ్యామ్, బి ఆర్ ఎస్ సీనియర్ నేత తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అది సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా కృషి చేసిన గొప్ప యువనేత కేటీఆరని కొనియాడారు. తన తండ్రి కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ,రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసి, నిరంతరం, అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారన్నారు.రానున్న రోజులలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలన వస్తవ్యస్తంగా తయారైందని, ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, ఆరోపించారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా పేద ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీమంత్రి కేటీఆర్ చరిత్ర పుటల్లో నిలిచారన్నారు. రైతు బంధును ఏకకాలంలో అమలు చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇవ్వడంలో విఫలమయ్యారని, రెండు పర్యాయాలు రైతు భరోసా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన పింఛన్లు మంజూరు చేయలేదని, నూతనంగా ఏ ఒక్క పెన్షన్ ఇంతవరకు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆరోపించారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, మహిళలకు 2500 అమలులేదని, కళ్యాణ లక్ష్మికి తు లం బంగారం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో, జూపల్లి సందీప్ రావు,సూర శ్యామ్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, పారుపల్లి గుణపతి, కొదురుపాక సర్పంచ్ స ట్టు ఉత్తమ కుమారి,కన వేణ



సతీష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మొలుగూరి అంజయ్య గౌడ్, తిప్పారపు దయాకర్, తిప్పారపు లక్ష్మణ్, శీలం శంకర్,మైలారం నారాయణ,తాత సదానందం, క్యాదాసి చంద్రమౌళి, సాజిద్,కనకం శంకర్, గరిగంటి కుమార్ బాబు, న్యాతరినారాయణ,గందె మల్లికార్జున్, కొమురయ్య, కాంపల్లి రాజేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ కార్యాలయంను వార్షిక తనిఖీ చేసిన డీసీపీ రామ్ రెడ్డి

**సుల్తానాబాద్,జూలై 24(జనంసాక్షి) :** ప్రజలతో బాధ్యతగా వ్యవహరించాలనిఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి సూచించారు.శు క్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయం ను వార్షిక తనిఖీ లలో భాగంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఐపీఎస్,తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న డీసీపీ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం, సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు,అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ,తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సిఐ రంజిత్ రావుకు సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి , వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో ,పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన



కల్పించాలని, అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే, విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.డీసీపీ రామ్ రెడ్డి,పోలీస్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలోమొక్కలు నాటారు.ఈ తనిఖీలలో పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ సుల్తానాబాద్ రంజిత్ రావు,సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు,చంద్రకుమార్,సనత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లాఠీచార్జీతో నీట్ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరు

## బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్

పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) : నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జీ చేయడం అత్యంత దుర్మార్గమని,ఇలాంటి చర్యలతో ఉద్యమాలను ఆపలేరని బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్ తీవ్రంగా హెచ్చరించారు.నీట్ అభ్యర్థుల పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఎస్పీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరికిల్ల మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.దేశాన్ని విద్యాపరంగా అంధకారంలోకి నెట్టేస్తున్న చేతకాని బీజేపీ ప్రభుత్వం,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే తమ పదవులకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్




చేశారు.విద్యార్థులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ దేశవ్యాప్త పోరాటానికి,నీట్ విద్యార్థుల డిమాండ్లకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు,మాజీ ముఖ్యమంత్రి,ఎంపీ కుమారి మాయావతి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యాదసి రవిందర్,జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,కోశాధికారి పులిపాక బొందాలు, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకూరి దుర్గయ్య,మంథని ఇంచార్జ్ జనగామ రవి కుమార్,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్,అధ్యక్షులు జనగామ లింగయ్య,జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత,పెద్దపల్లి అసెంబ్లీ ఉపాధ్యక్షులు బోయిని రంజిత్,ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్,కోశాధికారి మల్లారపు రవిందర్,పెద్దపల్లి నియోజకవర్గ మహిళా కన్వీనర్ కల్వల శోభ,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,తదితరులు పాల్గొన్నారు.

# జూలై 30న టాస్క్, ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళా

## - జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్‌లిలి

పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, పెద్దపల్లి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో జూలై 30, 2026న పెద్దపల్లిలోని టాస్క్ రీజనల్ సెంటర్‌లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.



హైదరాబాద్ సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలో ఉద్యోగాల భర్తీ కోసం 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18,000 నుంచి రూ.20,000 వరకు వేతనంతో పాటు పీఎఫ్ (పి ఎఫ్), ఈఎస్ఐ (ఇ ఎస్ ఐ), ఉచిత భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.అదే రోజు బీఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసిన అభ్యర్థుల కోసం మూడు నెలల లిలిట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్‌లిలికు నమోదు, ఎంపిక ప్రక్రియ కూడా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించి, అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలతో జూలై 30, 2026న పెద్దపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్‌కు హాజరై ఇంటర్వ్యూలు, నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ ప్రత్యేక జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలోపేర్కొన్నారు.

# బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా సమన్వయకర్త మాగదీప్తి

పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల (బీసీ వెల్ఫేర్ గురుకుల ఎడ్యుకేషనల్ సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త మాగదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ (బై పీ సి) గ్రూపులు, బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ (ఎం పి సి), బైపీసీ (బై పీ సి) సీఈసీ (సి ఇ సి) గ్రూపులలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మార్చి--2026లో పదో తరగతి (ఎస్ ఎస్ సి) ఉత్తీర్ణులై, 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులులిలి సాధించిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు.ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు ఎస్ ఎస్ సి మార్కుల మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్,ఎస్ ఎస్ సి బోనాఫైడ్ సర్టిఫికెట్‌లిలి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.జూలై 28, 2026 (మంగళవారం) ఉదయం 10.00 గంటలకులిలి భూపతిపూర్ (క్రాస్ రోడ్),రాజీవ్ రహదారి, సుల్తానాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత తేదీన అవసరమైన ధ్రువపత్రాలతో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని,అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం లిలి9550446246 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సమన్వయకర్త కోరారు.




# పెద్దపల్లి -కునారం రైల్వే గేట్ తాత్కాలిక మూసివేత

## - ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని రైల్వే అధికారుల సూచన

పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) : పెద్దపల్లి - కునారం రోడ్డులోని రైల్వే గేట్ వద్ద అత్యవసర రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.ఈ ట్రాక్ భద్రతా పనుల కారణంగా జూలై 25 ఉదయం 6 గంటల నుండి జూలై 31 సాయంత్రం 7 గంటల వరకు ఆ మార్గంలో రోడ్డు రవాణా రాకపోకలను పూర్తిగా మూసివేయనున్నట్లు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రయాణికులు,వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు కోరారు.ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యానికి రైల్వే శాఖ చింతిస్తోందని, తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల నిమిత్తం ఈ ముందస్తు సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో,స్టేషన్ హౌస్ ఆఫీసర్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్,ఆర్టీసీ మేనేజర్,లారీ,ఆటో అసోసియేషన్ ప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు మరియు ప్రెస్ క్లబ్‌కు లేక ద్వారా తెలియజేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలోని వాసవి స్కూల్‌లో హరిత హారం

## - గోరింటాకు వేడుకలు



పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) : పెద్దపల్లిలోని వాసవి స్కూల్‌లిలో శుక్రవారం హరిత హారం, ఆషాఢ మాస గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అదేవిధంగా, ఆషాఢ మాసంలో నిర్వహించే గోరింటాకు వేడుకల విశిష్టత, సాంప్రదాయ విలువలను బాలికలకు ప్రత్యేకంగా తెలియజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మానస, కృష్ణవేణి, అంజలి, నస్రీన్, ప్రియ, మెహక్, సౌమ్య, లావణ్యలిలి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా మాజీ మంత్రి కెటీఆర్ జన్మదిన వేడుకలు

## - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు

పెద్దపల్లి,జూలై 24(జనంసాక్షి) : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కే. తారకరామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని సుమారు 150 మందికి పైగా ఇన్-పేషెంట్లకు పండ్లను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ కేవలం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికే పరిమితం కాకుండా, సమాజా నికి, ప్రజలకు సేవ చేయాలని పిలుపునివ్వడం ఆయన సంస్కారానికి, ప్రజా సంక్షేమ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అన్నారు.ఈ సంద ర్భంగా కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపు తూ,వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని



దాసరి మనోహర్ రెడ్డి ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిసిన హోం గార్డ్స్ వెల్ఫేర్ సొసైటీ

సుల్తానాబాద్,జూలై 24(జనం సాక్షి): ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మంత్రి హోదా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ



హోంగార్డ్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాతరి శ్రీనివాస్ గాజుల అంజయ్య వేముల మహేందర్ మీసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో విజయ రమణారావు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు.

## రామగిరిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బేగంపేట్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



రామగిరి, జూలై 24 (జనం సాక్షి):బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం రామగిరి బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగేపల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన అనంతరం బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పరితపించే కేటీఆర్, ఢిల్లీలో ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుని హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమం చేపట్టిన ప్రజాబాంధవుడని కొనియాడారు. మాజీ రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఐటీ మినిస్టర్‌గా విశేష సేవలందించిన కేటీఆర్ అనేక ఐటీ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని గుర్తుచేశారు. కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మళ్లీ మంత్రిగా నిరుద్యోగులకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, గద్దల శంకర్, రాచకొండ లక్ష్మణ్, తుమ్మల అశోక్, వీఐపీ సది, బత్తిని ప్రశాంత్, నాయకులు వేగోలపు శ్రీనివాస్ గౌడ్, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్, మేడగోని రాజన్న, రొడ్డ శ్రీనివాస్, ధర్మల రాజసంపత్, దామెర శ్రీనివాస్, బూరుగు రాజు, గద్దల ఓదెలు, బొంకూరి పోశం, బొంగురాల రవీందర్, బీసగోని శ్రావణ్, కొమురయ్య, ఓదెలు, ఆయిందాల రమేష్, రేండ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోరంటాలప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**గంభీరావుపేట జూలై 24 (జనం సాక్షి ):**గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం, వాటి పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజిరెడ్డి వార్డ్ మెంబర్లు మాజీ జడ్పీటీసీ విజయ లక్ష్మణ్ తో పాటు వార్డ్ మెంబర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి



**కమాన్ పూర్, జులై 24, (జనంసాక్షి ):** శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది పనితీరు కేసుల వివరాలు ఎస్సై కొట్టే ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ కు వచ్చే బాధ్యులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. అలాగే శాంతి భద్రత పరిరక్షణకు భంగం కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట గోదావరిఖని రెండో పట్టణ సీఐ ప్రసాదరావు ఉన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బండ రమేష్



గంభీరావుపేట జూలై 24 (జనం సాక్షి ):గంభీరావుపేట మండలంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకుడు బండ రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో పలు మొక్కలను నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బండ రమేష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందిస్తున్నామని అన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘ ఎన్నికల్లో నూతన నాయకత్వం ఎన్నిక



**కరీంనగర్ టౌన్,జూలై 24,( జనంసాక్షి):** శాతవాహన విశ్వవిద్యాలయంలో జూలై 23న నిర్వహించిన విద్యార్థి సంఘ ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. విద్యార్థుల మద్దతుతో వివిధ పదవులకు నూతన ప్రతినిధులు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎం. కేశవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్, జనరల్ సెక్రటరీగా ప్రవీణ్, జాయింట్ సెక్రటరీగా బి. సుమన్, కల్చరల్ ఇన్‌చార్జ్‌గా సాయి కిరణ్, లైబ్రరీ ఇన్‌చార్జ్‌గా శంకర్, మెస్ ఇన్‌చార్జ్‌గా రమేష్, మెడికల్ ఇన్‌చార్జ్‌గా దినేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను విద్యార్థులు కరికే మహేష్, జంగపెల్లి వరుణ్ శివాజీ, లక్ష్మణ్ సాయి, ఓం ప్రకాష్ శాలువాలతో సత్కరించారు. అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు నూతన నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం, విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, హాస్టల్, మెస్, లైబ్రరీ, సాంస్కృతిక, వైద్య సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరి సహకారంతో విద్యార్థి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

## నీట్ లీకేజీ నిరసనకారులపై లాఠీచార్జీని ఖండిస్తూ ఎస్‌యూ జేఏసీ ఆందోళన



కరీంనగర్ టౌన్, జూలై 24 (జనం సాక్షి):ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నీట్ ప్రశ్నాపత్ర లీకేజీపై న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని ఖండిస్తూ శాతవాహన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఎస్‌యూ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ ప్రశ్నాపత్ర లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కోరారు. అలాగే ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో విద్యార్థులపై దాడులు ఆపాలి, నీట్ లీకేజీపై న్యాయం చేయాలి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కేశవ్, శ్రావణ్, ప్రవీణ్, శంకర్, రాజు, రవళి, మణిషా, కీర్తి, శ్రావణి, రమ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన విద్యార్థి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**కరీంనగర్ టౌన్, జూలై 24 (జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శాతవాహన విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద విద్యార్థి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మల్యాల రాకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేపర్ లీకేజీలు, తగిన ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నిరసనలో కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు, స్టేట్ హాస్టల్ స్పోక్ కన్వీనర్ నందు, నగర కార్యదర్శి యోగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి, ఆకాష్, ప్రశాంత్, యశ్వంత్, శివ, బన్నీ, రాజేందర్, థామస్ విగ్నేష్, విష్ణు, వంశీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల మౌన దీక్ష

**కొత్తపల్లి, జూలై 24 (జనం సాక్షి):** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వహణను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన మౌన దీక్ష 14వ రోజుకు చేరుకుంది. టీజీపీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టీజీఎన్‌పీడీసీఎల్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులందరూ ముఖాలకు నల్ల రిబ్బన్లు కట్టుకొని, ప్లకార్డులు చేతబట్టి మౌనంగా శాంతియుత నిరసన తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మహేందర్‌రావు, శ్రీనివాస్, రఘు, రాజు, సంపత్‌కుమార్, యుగంధర్, సంతోష్, రంగు వెంకటనారాయణ, నిఖిల్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలకు పంపిణీ



**హుజురాబాద్,జూలై 24(జనం సాక్షి):**హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుజరాబాద్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న 54 మంది మున్సిపల్ మహిళ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ చీరలను మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, మున్సిపల్ కౌన్సిలర్స్ చేతిలో మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... తల్లి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి రిటైర్ అయిన తర్వాత కూడా పెన్షన్ డబ్బులను సమాజంలోని పేదలకు అనేక సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం గొప్ప విషయం అని అన్నారు. మధ్యాహ్నం వంట కార్మికులకు, స్కావెంజర్లకు, పారిశుద్ధ కార్మికులకు,సమాజంలోని పేదలకు చీరలు పంపిణీ చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి వెన్నెముక లాంటి వారు ప్రతిరోజు వీధులను, డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి అంటువ్యాధులు రాకుండా కాపాడే మీ సేవలు అమూల్యమని, ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ కార్మికులకు సెల్యూట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ సునీత, సింధుజ, సమ్మయ్య, సుమలత, శ్రీలేఖ, భారతి,జమదగ్ని, అబ్దుల్ హాలీం, రొంటాల బుచ్చయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మంథని, జూలై 24, (జనంసాక్షి ) :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా మంథని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారంజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్, సర్పంచ్లు కనవేన కొమురయ్య, కరెంగుల సుధాకర్, బిఆరెస్ నాయకులు కొండా రవీందర్, కన్నావేన శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, ప్రసాద్ రావు, వేముల లక్ష్మణ్, పెగడ శ్రీనివాస్,జంజర్ల శేఖర్, మంథని లక్ష్మణ్, అలుగు వెళ్ళి విరారెడ్డి, ఎరుకల రవి, మిట్ట సతయ్య, పుట్ట రామయ్య, యాకుబ్, జావీద్, అసిఫ్, ఇర్ఫన్, పిల్లి సత్తయ్య, సంతు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.